ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -290 పేజీలు - 8 వెల - 03/- బుధవారం 4 ఫిబ్రవరి 2026

# శ్రీవారి నెయ్యి కల్తీపై విచారణ కమిషన్

## శ్రీవారి నెయ్యి కల్తీపై కేబినెట్ సుదీర్ఘ సమీక్ష

**కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు**

**కల్తీ సంగతి తెలిసీ మౌనంగా వైకాపా పాలకులు**

**సీఎఫ్‌టీఆర్ నివేదికను కావాలనే తొక్కిపెట్టారు**

**కేబినేట్ వివరాలను వెల్లడించిన మంత్రులు**



**అమరావతి,జనవరి, 03,( రిపబ్లిక్ న్యూస్)**
కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు వెలుగు చూశాయని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ మంత్రి వర్గ సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో కలిసి పయ్యావుల మీడియాతో మాట్లాడారు. మంత్రివర్గ సమావేశంలో అజెండా అంశాలు పక్కనపెట్టి మరీ తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారాన్ని సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. మిగతా 2లో...

# సహనానికి దక్కిన విజయం!

## విమర్శలు వచ్చినా ఓర్పుతో సహించాం

అదే ఇప్పుడు మనలను ముందకు తీసుకెళ్లింది

అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోడీ

ఎన్‌డిఎ సమావేశంలో మోడీని సన్మానించిన ఎంపిలు

2లో.



# ట్రంప్ ఒత్తిడికి ప్రధాని తలొగ్గారు

**మోడీ అమెరికాకు అమ్ముడు పోయారు -ఆదానీ కేసులో మోడీకి భయం పట్టుకుంది**

**అమెరికా ట్రేడ్ డీల్‌పై రాహుల్ విమర్శలు**



న్యూఢిల్లీ,**జనవరి, 03,( రిపబ్లిక్ న్యూస్)**
అమెరికా, భారత్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని మోదీ అమ్ముడుపోయినట్లు పేర్కొన్నారు. ట్రంప్ వత్తిడికి మోదీ తలొగ్గినట్లు ఆరోపించారు. పార్లమెంట్ ఆవరణలో మీడియాతో రాహుల్ మాట్లాడారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసు వల్ల ప్రధాని మోదీ తీవ్ర వత్తిడిలో ఉన్నట్లు ఆరోపించారు. అదానీపై అమెరికాలో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో కూడా మోదీ ఆందోళనలో ఉన్నట్లు రాహుల్ పేర్కొన్నారు. మోదీజీ భయపడుతున్నారని, నాలుగు నెలలుగా వాణిజ్య ఒప్పందం స్తంభించిందని, కొన్ని కారణాల తప్ప ఏమీ మారలేదని, నిన్న సాయంత్రం ఒప్పందం కుదుర్చుకున్నారని గాంధీ అన్నారు. మిగతా 2లో...

# వ్యవసాయ కూలీల ట్రాక్టర్ బోల్తా

**నలుగురు మహిళా కూలీలు మృతి**

**పలువురికి తీవ్ర గాయాలు**

**జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలో ఘటన**



**మల్లాపూర్,జనవరి, 03,( రిపబ్లిక్ న్యూస్)**
వ్యవసాయ కూలీ పనికి వెళ్లిన మహిళా కూలీల ట్రాక్టర్ బోల్తా పడటంతో నలుగురు మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలో మంగళవారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన సుమారు 12 మంది మహిళా కూలీలుమిగతా 2లో...



# 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్

**లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తత...**

**బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు వేటు వేసిన ఇన్ఛార్జి స్పీకర్**

**చైర్ వైపు కాగితాలు విసిరి, సభకు అంతరాయం కలిగించారని ఆగ్రహం**

**చైనా సరిహద్దు వివాదంపై చర్చకు పట్టుబట్టిన రాహుల్ గాంధీ**

**మాజీ ఆర్మీ చీఫ్ నరవణే పుస్తక ప్రస్తావనపై సభలో వాగ్వాదం**

న్యూఢిల్లీ,**జనవరి, 03,( రిపబ్లిక్ న్యూస్)**
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మంగళవారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సభలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి, నిరసన పేరుతో కాగితాలను మిగతా 2లో...



# ప్రకృతి వ్యవసాయ హబ్‌గా ఏపీ

**అమరావతి,జనవరి, 03,( రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ, ఏలూరు జిల్లాలో సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ స్థాయిలో 'కోకో సిటీ' ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై సచివాలయంలో ఉన్నతాధికారులతో మిగతా 2లో...

**ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ: సీఎం చంద్రబాబు**

**లంబసింగిలో కుంకుమపువ్వు సాగుకు ప్రణాళిక ఆక్వా సాగు వివరాల నమోదు తప్పనిసరి**

**రైతుల కోసం డిజి రైతు బజార్, కిసాన్ డ్రోన్ యాప్‌ల ప్రారంభం**

# దేశ గోప్యతను అడ్డుకోలేరు

**వాట్సాప్ ప్రైవసీ పాలసీపై విచారణ**

**ఇక్కడి చట్టాలను గౌరవించకుంటే వెళ్లిపోండి**

**మెటా సంస్థ తీరుపై సుప్రీం ఆగ్రహం**




న్యూఢిల్లీ,**జనవరి, 03,( రిపబ్లిక్ న్యూస్)**
ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటాపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. మిగతా 2లో...

# ఎపిలో రెడ్ బుక్ రాజ్యాంగం

**పార్లమెంట్ ఆవరణలో వైకాపా ఎంపిల నిరసన**

**రాష్ట్రపతి పాలన విధించాలని ఎంపిల డిమాండ్**

న్యూఢిల్లీ,**జనవరి, 03,( రిపబ్లిక్ న్యూస్)**
కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు లక్ష్యంగా దాడులు, అక్రమ కేసులు పెరిగిపోయాయని వెరసి శాంతి భద్రతలు విఫలమయ్యాయని వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పార్లమెంటు ఆవరణంలో 2లో...



## ఎక్కువ ధరలకు మద్యం అమ్మడం నిబంధనలకు విరుద్ధం

**పవన్ కల్యాణ్ సీరియస్**

**ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**మద్యం దుకాణాలపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశం**

**అమరావతి,జనవరి, 03,( రిపబ్లిక్ న్యూస్)**
ఏపీలో పలుచోట్ల వైన్ షాపుల్లో ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఆరోపణలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. అధిక ధరలకు మద్యం అమ్మడం నిబంధనలకు విరుద్ధమని ఆయన అన్నారు. మిగతా 2లో...



# సహనానికి దక్కిన విజయం!

న్యూఢిల్లీ,**జనవరి, 03,( రిపబ్లిక్ న్యూస్)**
ఇంతకాలం సహనంగా ఉన్నందువల్లనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం అమనకు అనుకూలంగా మారిందని ప్రధాని మోడీ అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ముందడుగగా ఆయన అభివర్ణించారు. ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకుని ఓర్పుతో ఓపిక పట్టామని అన్నారు. అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు. ప్రపంచ వ్యవహారాల్లో, సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు ఈ సమావేశంలో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకుని వచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు. వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటు న్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందన్నారు. దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు. మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ తప్పకుండా నిలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. అంతకుముందు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. పార్లమెంట్ కార్యకలాపాలకు ముందు ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సన్మానించారు. భారత్‌తో ట్రేడ్ డీల్ కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యంలో.. ఒప్పందం కోసం ప్రధాని చేసిన కృషికి గాను ఈ సన్మానం చేశారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష, అధికారపక్ష సభ్యుల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కీలక భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందులోభాగంగా ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశం చేసారు.

--------------

# ఎపిలో రెడ్ బుక్ రాజ్యాంగం

(మొదటి పేజి తరువాయి)
ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఏపీలో కూటమి ఆటవిక పాలనను వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ ఎదుట ధర్నా చేపట్టింది. మంగళవారం ఉదయం వైఎస్సార్‌సీపీ ఎంపీలు ప్లకార్డులతో ఆందోళనకు దిగారు. ఏపీ శాంతి భద్రతల వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని.. అవసరమైతే రాష్ట్రపతి పాలన విధించాలని నినాదాలు చేశారు. ఇళ్లు, కార్లు తగులబెట్టడం, తప్పుడు కేసులు నమోదు చేసి వేధించడం వంటి దుశ్చర్యలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ పాలనకు బదులు సొంతంగా రూపొందించుకున్న 'రెడ్ బుక్ రాజ్యాంగం'ను అమలు చేస్తున్నట్లుగా పరిస్థితి మారిందని, దీనివల్ల ప్రజలకు, ప్రతిపక్షాలకు న్యాయం పూర్తిగా దూరమైందని తీవ్రంగా విమర్శించారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజిని ఇళ్లపై జరిగిన దాడులను ప్రస్తావిస్తూ, ఇవి
కూటమి ప్రభుత్వ ప్రతీకార రాజకీయాలకు స్పష్టమైన నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని, పోలీసులు నిస్సహాయ స్థితిలో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ పరిస్థితిపై ప్రధాని, కేంద్ర హోం మంత్రి వెంటనే జోక్యం చేసుకుని ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలను పునరుద్ధరించాల్సిన బాధ్యత తీసుకోవాలని వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీలు డిమాండ్ చేశారు.ఏపీలో ఆటవిక పాలన కొనసాగుతోంది. ప్రతిపక్ష నేతల ఇళ్లపై దాడులు పరిపాటిగా మారాయి. కేంద్రం వెంటనే జోక్యం చేసుకోవాలి. శాంతి భద్రతలను పరిరక్షించాలి. రాష్ట్రపతి పాలన విధించాలి అని వైఎస్సార్‌సీపీ ఎంపీలు కేంద్రాన్ని కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో ప్రతీకార రాజకీయాలు మొదలయ్యాయి. వైఎస్సార్‌సీపీ నేతలను లక్ష్యంగా చేసుకుని.. అక్రమ కేసులు, అరెస్టులు చేయించడమే కాదు.. హత్యలకూ పాల్పడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా వదలడం లేదు. ఈ క్రమంలోనే.. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ నివాసాలపై అధికార టీడీపీ దాడులు చేసింది. ఈ జంగిల్ రాజ్‌పై చట్టబద్ధంగా, అహింసా పద్ధతుల్లో వైస్సార్‌సీపీ పోరాటాన్ని ప్రారంభించింది. ఇప్పటికే ఈ పరిస్థితులను కేంద్ర హోం శాఖ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లింది వైఎస్సార్‌సీపీ. త్వరలో హోంమంత్రి అమిత్ షాను కలసి పరిస్థితులను ఆయనకు వివరించాలని భావిస్తోంది.

# ట్రంప్ ఒత్తిడికి ప్రధాని తలొగ్గారు

(మొదటి పేజి తరువాయి)
నరేంద్ర మోదీపై తీవ్రమైన వత్తిడి ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మోదీ ఇమేజ్‌కు చెందిన బెలూన్ వేల కోట్లతో తయారైందని, అది ఏ క్షణమైనా పేలుతుందని ప్రతిపక్ష నేత అన్నారు. మన ప్రధాని అమెరికా వత్తిడికి తలొగ్గారని, భారత దేశ ప్రజలు దీని గురించి ఆలోచించాలని, భారతీయ రైతులు ఆ డీల్ గురించి ఆలోచించాలని, మీ శ్రమ, రక్తం, చమటను మోదీ అమ్మేస్తున్నారని ఆరోపించారు. కేవలం రైతులే కాదు. యావత్ దేశాన్ని అమ్మేశారని, అందుకే తనను సభలో మాట్లాడనివ్వడం లేదని రాహుల్ అన్నారునాలుగు నెలలుగా నిలిచిపోయిన భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంత అకస్మాత్తుగా సంతకాలు జరగడంపై రాహుల్ గాంధీ పలు ప్రశ్నలు గుప్పించారు. ఈ డీల్ వివరాలు కేంద్రం వెల్లడించాలని డిమాండ్ చేశారు. ట్రంప్ ఒత్తిడితోనే మోదీ ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారని, దేశాన్ని అమ్మకానికి పెట్టారని, తమ ఇమేజ్ ఎక్కడ దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ వణుకుతున్నారు. భారత్-అమెరికా ట్రేడ్ డీల్ నాలుగు నెలలుగా నిలిచిపోయింది. దానిపై సోమవారం రాత్రి నరేంద్ర మోదీ సంతకం చేశారు. ఆయనపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. నరేంద్ర మోదీ ఇమేజ్ దెబ్బతినవచ్చు. రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నేతను మాట్లాడనీయక పోవడం ఇదే మొదటిసారి. ట్రేడ్ డీల్ విషయంలో రాజీపడ్డారు. దేశాన్ని అమ్మేశారు. ఇంతవరకూ మలచుకుంటూ వస్తున్న తన ఇమేజ్ ఇప్పుడు దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారు' అని రాహుల్ విమర్శించారు. మోదీ భయపడడానికి కారణాలను రాహుల్ వివరిస్తూ.. 'అదానీపై అమెరికాలో కేసు ఉంది. నిజానికి ఇది మోదీపై కేసు. ఎప్‌స్టీన్ ÷ల్స్‌లో చాలా విషయాలున్నాయి. దానిని అమెరికా ఇప్పటికీ విడుదల చేయలేదు. ఆ ఒత్తిడి కూడా ఉంది. ఒత్తిడికి కారణమవుతున్న రెండు పాయింట్లు ఇవే. దేశం దీనిని అర్థం చేసుకోవాలి' అని అన్నారు.

# 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్

(మొదటి పేజి తరువాయి)
చింపి స్పీకర్ ఛైర్ వైపు విసిరారన్న కారణంతో 8 మంది కాంగ్రెస్ ఎంపీలను లోక్‌సభ నుంచి సస్పెండ్ చేశారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని స్పీకర్ ప్యానెల్ ఆఫ్ చైర్ పర్సన్స్ లో ఒకరైన దిలీప్ సైకియా (ప్యానెల్ స్పీకర్) ప్రకటించారు. సస్పెన్షన్ వేటు పడిన వారిలో అమరీందర్ సింగ్ రాజా వారింగ్, మాణికం ఠాగూర్, గురుజీత్ సింగ్ ఆజులా, హిబి ఈడెన్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ యాదవరావు పడోలే, ఎస్.వెంకటేశన్, డీన్ కురియకోస్ ఉన్నారు. "ప్రతిపక్షాలకు తమ గళం వినిపించే హక్కు ఉంది, కానీ నిరసన పేరుతో సభను పూర్తిగా స్తంభింపజేయడం, ప్రొసీడింగ్స్ జరగకుండా అడ్డుకోవడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధం" అని దిలీప్ సైకియా వ్యాఖ్యానించారు.అంతకుముందు, సరిహద్దుల్లో చైనా ఆక్రమణల అంశంపై చర్చించాలంటూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే రాసిన పుస్తకానికి సంబంధించిన ఓ మ్యాగజైన్ కథనాన్ని రాహుల్ ప్రస్తావించారు. అయితే, ధృవీకరించని వార్తా కథనాలను సభలో చదవకూడదని ప్యానెల్ స్పీకర్ సైకియా అభ్యంతరం తెలపడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రాహుల్ స్పందిస్తూ.. "మాట్లాడటానికి నాకు ఎవరి అనుమతి అవసరం లేదు. నేను ప్రతిపక్ష నాయకుడిని.. నాకు పర్మిషన్ అనే పదం వాడటం సరికాదు" అని మండిపడ్డారు.
తూర్పు లడఖ్‌లో ఘర్షణల వల్ల భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారని, దీనిపై ప్రధాని స్పందన ఏమిటని రాహుల్ ప్రశ్నించారు. ఈ సమయంలోనే అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. విపక్ష సభ్యులు వెల్ లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గందరగోళం మధ్యే సస్పెన్షన్ తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం సభను మంగళవారానికి వాయిదా వేశారు. టీడీపీ ఎంపీ జి.ఎం. హరీశ్ బాలయోగి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మాట్లాడేందుకు ప్రయత్నించినప్పటికీ, సభలో నిరసనల హోరు తగ్గకపోవడంతో ప్రసంగం కొనసాగలేదు.

## ఎక్కువ ధరలకు మద్యం అమ్మడం
# నిబంధనలకు విరుద్ధం

(మొదటి పేజి తరువాయి)
కాకినాడ జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరకు మద్యం విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు తనకు అందాయని చెప్పారు.
ఇలాంటి అమ్మకాల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని పవన్ చెప్పారు. ఎంఆర్పీ ధరలకే మద్యం విక్రయించాలని... ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలను దోచుకుంటామంటే చూస్తూ ఊరుకోబోమని వార్నింగ్ ఇచ్చారు. మద్యం దుకాణాలపై నిరంతర నిఘా ఉంచాలని... అధిక ధరలకు మద్యం విక్రయించే దుకాణదారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధింత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మద్యం విక్రయాల్లో ఎలాంటి అక్రమాలకు తావు ఉండటానికి వీల్లేదని అన్నారు. ప్రజల ప్రయోజనాలే కూటమి ప్రభుత్వానికి ప్రధానమని చెప్పారు.

# వ్యవసాయ కూలీల ట్రాక్టర్ బోల్తా

(మొదటి పేజి తరువాయి)

పసుపు రిక్కా పనికి వెళ్లారు. తిరిగి సాయంత్రం ట్రాక్టర్‌పై గ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలో ట్రాక్టర్ అదుపు తప్పడంతో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మొగిలిపేట గ్రామానికి చెందిన మంగళరాపు లలిత(45), పెద్దిరెడ్డి గంగు(50), సంపంగి లక్ష్మి(35), రొడ్డ వైష్ణవి(15) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందగానే స్థానికులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లో సమీప ఆస్పత్రికి తరలించారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ఈ ప్రమాదంతో మొగిలిపేట గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# శ్రీవారి నెయ్యి కల్తీపై విచారణ కమిషన్

(మొదటి పేజి తరువాయి)

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మూడు గంటలపాటు కొనసాగిన క్యాబినెట్ భేటీలో సిట్ నివేదికపైనా చర్చ జరిగింది. ఆ నివేదికలో పాత్రధారులపైనే చర్యలకు సిట్ సిఫార్సు చేసిందని అభిప్రాయపడింది. సిట్ విచారణ, ఛార్జ్‌షీట్, ప్రభుత్వానికి సమర్పించిన అంశాల్లో తేడాలను మంత్రివర్గం గుర్తించింది. ఈ మూడింటిపై అధ్యయనం చేసి వాస్తవాల సమర్పణకు కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విచారణలో ఉన్న వాస్తవాలు ఛార్జ్‌షీట్‌లో ఎందుకు నమోదు చేయలేదనే దానిపై సమావేశంలో చర్చ జరిగింది. సిట్ నివేదికలోని లోపాలను సరిచేసి, అసలు సూత్రధారులను కనుగొనేందుకు కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించాలని కేబినెట్ నిర్ణయించింది. అప్పట్లో పర్చేస్ కమిటీకి సభ్యులు కాని భూమన కరుణాకర్ రెడ్డిని ప్రత్యేక ఆహ్వానితుడిగా పిలిచారని సీఎం చంద్రబాబుకు మంత్రులు వివరించారు. అయితే, ఆనాడు కమిటీ సభ్యులుగా ఉన్న తనను, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని పిలవలేదని మంత్రి పార్థసారథి చెప్పారు. రసాయనాల మిశ్రమం కలిసిన లడ్డూలను అయోధ్యకు కూడా పంపారని కేబినెట్‌లో అధికారులు పేర్కొన్నారు. నెయ్యి టెండర్ నిబంధనలను మార్చడంపైనా మంత్రివర్గంలో చర్చ జరిగింది.ఫేక్ డాక్యుమెంట్లతో టెండర్ దక్కించుకున్నారని, టెండర్ నిబంధనలను మార్చినప్పటికీ ఈఓగా ఉన్న సింఘాల్ అభ్యంతరం వ్యక్తం చేయకపోవడంపై పలువురు మంత్రులు ప్రశ్నలు లేవనెత్తారు. 2022లో సీఎఫ్‌టీఆర్ఐ నివేదికలో నెయ్యి కల్తీ జరిగిందని నివేదిక వచ్చినా పట్టించుకోకపోవడంపై చర్చించారు. అప్పటి అధికారులు బాలాజీ, సుబ్రహ్మణ్యం దానిని పక్కన పెట్టారని నివేదికలో పేర్కొన్నారు. ఎన్‌డీడీబీ నివేదికలో యానిమల్ ఫ్యాట్ ఉందని తేలిందని, అదే విషయాన్ని ముఖ్యమంత్రి చెప్పారని మంత్రులు తెలిపారు. సిట్ నివేదికలో కొంతమంది పేర్లు పేర్కొన్నప్పటికీ, చివరి ఫైడింగ్స్‌లో వాటిని పేర్కొనకపోవడంపై చర్చ జరిగింది. ఈ లోపాలన్నింటిపై కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించాలని కేబినెట్ నిర్ణయించింది. కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్ నివేదికను సాధ్యమైనంత త్వరగా సమర్పించాలని ఆదేశించింది. టెండర్ ప్రక్రియలో లోపాలపై దృష్టి సారించాలని కమిటీకి మంత్రిమండలి సూచించింది. సహకార డెయిరీలను పక్కన పెట్టేందుకు పథకం రూపొందించారని కేబినెట్ పేర్కొంది. సహకార డెయిరీలను పక్కన పెట్టడం ద్వారా బోగస్ డెయిరీలను రంగంలోకి తీసుకువచ్చారని అధికారులు వివరించారు. దీనిపైనా ఎంక్వైరీ కమిటీ దృష్టి సారించాలని ఆదేశాలు జారీ చేశారు. అడ్వకేట్ జనరల్, సీనియర్ అధికారుల అభిప్రాయాలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. అప్పటి ఛైర్మన్ సుబ్బారెడ్డి పాత్ర గురించి సిట్ నివేదికలో ఏమైనా పేర్కొన్నారా? అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఛార్జ్‌షీట్‌లో యానిమల్ ఫ్యాట్ ఉందని పేర్కొన్నారా? అని కూడా పవన్ అడిగారు. ఛార్జ్‌షీట్‌లోని 35వ పేజీలో స్పష్టంగా పేర్కొన్నారని పవన్‌కు చెప్పారు అధికారులు. అసలు సూత్రధారులను వెంటనే తేల్చాల్సిన అవసరం ఉందని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. సిట్ నివేదికలో లోపాలు ఉన్నాయని, అసలు సూత్రధారులను బయటకు తీసుకురాలేకపోయిందని మంత్రులు పేర్కొన్నారు. అందువల్ల వెంటనే అసలు సూత్రధారులపై ఫోకస్ పెట్టాలని మంత్రులు చెప్పారు. ఈ విషయాలను బహిర్గతం చేసేందుకే కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించామని ముఖ్యమంత్రి తెలిపారు. నివేదిక వచ్చిన వెంటనే ఎవరిపై చర్యలు తీసుకోవాలో నిర్ణయిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# దేశ గోప్యతను అడ్డుకోలేరు

(మొదటి పేజి తరువాయి)
ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పె ాచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. వాట్సాప్ ప్రైవసీ పాలసీపై అసహనం వ్యక్తం చేసారు. భారత్‌లో కార్యకలాపాలు సాగించాలంటే ఇక్కడి చట్టాలను పాటించి తీరాల్సిందేనని స్పష్టం చేసారు. మా దేశ గోప్యతతో మీరు ఆడుకోలేరు. మా డేటాకు సంబంధించి ఒక్క అంకెను పంచుకోవడానికి కూడా మిమ్మల్ని అనుమతించము' అని అమెరికాకు చెందిన మెటాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మందలించారు. దేశ చట్టాలను పాటించకపోతే భారతదేశం విడిచి వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీకి సంబంధించిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తాజాగా విచారించింది. వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగదారుల డేటాను పంచుకోవడం దోపిడీ అని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. దేశంలోని లక్షలాది మంది పేదలు, చదువురాని ప్రజలు ప్రైవసీ పాలసీని అర్థం చేసుకోగలరా అని మెటా ప్రతినిధులను చీఫ్ జస్టిస్ సూటిగా ప్రశ్నించారు .కొన్ని సందర్భాల్లో మెటా పాలసీలు అర్థం చేసుకోవడం తమకే ఇబ్బందిగా మారుతోందని, అలాంటప్పుడు గ్రామీణ భారత దేశ ప్రజలకు ఎలా అర్థం అవుతుందని ప్రశ్నించారు. కాగా, మెటా ఇంజినీరింగ్ బృందం ఇతరుల వాట్సాప్ మెసేజ్‌లను చదవగలదని వాట్సాప్ అంతర్జాతీయ వినియోగదారుల బృందం ఇటీవల అమెరికా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరికలు మెటాను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి. కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే.. దానికి సంబంధించిన ప్రకటనలే ఫోన్‌లో కనిపించాయన్నారు. ఇక దేశంలోని లక్షలాదిమంది పేద, చదువురాని ప్రజలు ఈ విధానాలను ఎలా అర్థం చేసుకుంటారని ప్రశ్నించారు. 2021 జనవరిలో వాట్సప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం.. యూజర్లు వాట్సప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ, దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీనిపై జోక్యం చేసుకొన్న కేంద్ర ప్రభుత్వం వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని ఆదేశించింది. ఐటీ చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది. ఈ పాలసీపై దాఖలైన పిటిషన్‌పై తాజాగా విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది.

--------------

# ప్రకృతి వ్యవసాయ హబ్‌గా ఏపీ

(మొదటి పేజి తరువాయి)
నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కోకో సిటీలో సాగు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వంటి అన్ని ప్రక్రియలు ఒకేచోట ఉండేలా, ప్రపంచస్థాయి ప్రమాణాలతో దీనిని అభివృద్ధి చేయాలని ఆయన స్పష్టం చేశారు. దీనితో పాటు మామిడి, జీడిమామిడి, కొబ్బరి తోటల్లో కోకోను అంతర పంటగా సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు.
రాష్ట్రాన్ని దేశంలోనే అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 18 లక్షల మంది రైతులు 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేసేందుకు ముందుకొచ్చారని, ఈ స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. 2030-31 నాటికి 40 లక్షల మంది రైతులను భాగస్వాములను చేస్తూ, సాగు విస్తీర్ణాన్ని 50 లక్షల ఎకరాలకు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించారు.రసాయన ఎరువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించడం ద్వారా రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గి, వారి ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందని వివరించారు. ప్రకృతి సాగు ఉత్పత్తుల నాణ్యతను ధ్రువీకరించేందుకు సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ సదుపాయాలను ఏప్రిల్ నాటికి సిద్ధం చేయాలన్నారు. సుభాష్ పాలేకర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రైతులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.
సంప్రదాయ పంటలతో పాటు, వాణిజ్యపరంగా లాభదాయకమైన పంటల సాగును ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఇందులో భాగంగా, లంబసింగి ప్రాంతంలో స్థానిక గిరిజనుల భాగస్వామ్యంతో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో కుంకుమపువ్వు సాగు చేపట్టే సంస్థలకు అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. అరటి ఉత్పత్తిలో దేశంలో రెండో స్థానంలో ఉన్నా, ఎగుమతుల్లో వెనుకబడ్డామని, ఇకపై ఎగుమతులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.
వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన ఆక్వా, పౌల్ట్రీ పరిశ్రమల బలోపేతానికి కూడా ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. ఆక్వా రైతులు తమ సాగు వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకునే విధానాన్ని అమలు చేయాలన్నారు. పౌల్ట్రీ రంగానికి ఊతమిచ్చేలా, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలకు కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టులను నేరుగా రైతులకే అప్పగించాలని నిర్దేశించారు.
ఎల్‌నినో వంటి వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఏఐ ఆధారిత క్రాప్ అడ్వయిజరీ 'భారత్ విస్తార్' వంటి టెక్నాలజీలను వినియోగించుకోవాలని సీఎం సూచించారు. విజయవాడలో పీపీపీ విధానంలో ఫ్లవర్ మార్కెట్ నిర్మాణానికి అంగీకారం తెలిపారు.

# విద్యార్థి సంఘం నేతలను కిడ్నాప్ చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ పై చర్యలు తీసుకోవాలి

## పిడి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ



**నంద్యాల ఫిబ్రవరి 3 (రిపబ్లిక్ న్యూస్) :**
విద్యార్థి నాయకులను కిడ్నాప్ చేసిన తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి బౌన్సర్లను అరెస్టు చేయాలని పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ మాట్లాడుతూ తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో అక్రమంగా ఫీజుల దోపిడీ అరికట్టాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టి వెళ్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ ,జిల్లా నాయకులు వినోద్ లను మోహన్ బాబు యూనివర్సిటీ సంబంధించిన బౌన్సర్లు 40 మంది విద్యార్థి నాయకుల పైన దాడి చేసి కిడ్నాప్ చేయడానికి తీవ్రంగా ఖండించారు. తక్షణమే బౌన్సర్ల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి ఈ సంఘటనకు బాధ్యులైన మోహన్ బాబును అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజుల దోపిడీ ఫీజు రియంబర్స్మెంట్ రూపంలో 26 కోట్ల రూపాయలు అధికంగా వసూలు చేశారని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా కమిషన్ స్పష్టం చేస్తూ వసూలు చేసిన డబ్బులు విద్యార్థులకు తిరిగి వెనక్కి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థులకు డబ్బులు వెనక్కి ఇవ్వకుండా సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నారని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి 16 లక్షల రూపాయలు ఈ మధ్యకాలంలోనే యూనివర్సిటీకి జరిమానా విధించింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జరిమానా విధించినప్పటికీ యూనివర్సిటీ యాజమాన్యుల తీరు మారకపోవడంతో బుధవారం తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యులు వసూలు చేస్తున్న అక్రమ ఫీజులు అరికట్టాలని ధర్నా చేస్తున్న నాయకులను వారి ద్విచక్ర వాహనం పడదోసి వాళ్లను కొట్టి కారులో బలవంతంగా ఎక్కించుకొని కిడ్నాప్ చేయడం దారుణం అన్నారు మోహన్ బాబు యూనివర్సిటీ బౌన్సర్లు దురాగతలను ఖండించారు.. విద్యార్థులకు విద్యార్థి సంఘం నాయకులకు ఏమాత్రం ప్రాణహాని జరిగిన అందుకు మోహన్ బాబే పూర్తిగా బాధ్యత వహించాలని హెచ్చరించారు.. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి మోహన్ బాబు యూనివర్సిటీలో ఇంత జరుగుతున్న ఏమాత్రం పట్టించుకోలేదు ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో మోహన్ బాబు యూనివర్సిటీ చేస్తున్న అక్రమాల పైన విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారంలోకి వచ్చి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న అటువైపు కన్నెత్తి చూడకుండా రాష్ట్రంలో రెడ్ బుక్కు వెంటపెట్టుకొని తిరుగుతున్నట్లు ఉందన్నారు ప్రైవేట్ యూనివర్సిటీ లోపాలు అక్రమాలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని తెలిపారు. తక్షణమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ సంఘటన పైన తీసుకోవాలని అదేవిధంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న విద్యార్థి నాయకుల పైన దాడులు చేసి కిడ్నాప్ చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ వద్ద ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.




# మాల మహానాడు క్యాలెండర్ ఆవిష్కరణ

**చిప్పగిరి, జనవరి, 3,( రిపబ్లిక్ న్యూస్)**ఆలూరు నియోజకవర్గంలో ఆలూరు పోలీస్ స్టేషన్ నందు మంగళవారం మాల మహానాడు క్యాలెండర్ ను ఆలూరు సీఐ శంకర్ రెడ్డి చేతుల మీదగా మాలమహానాడు క్యాలెండర్ ని ఆవిష్కరించారు , మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మహంది పాల్గొన్నారు అని , డివిజన్ నాయకులు చిప్పగిరి కె.చిరంజీవి మంగళవారం తెలిపారు, ఈ కార్యక్రమంలో కుందనగుర్తి ఆనంద్, కిరణ్, అత్తిబెలగల్ నారాయణ, వీరేష్, మలమహానాడు నాయకులు, తదితరులు పాల్గోనటం జరిగింది అని చిప్పగిరి డివిజన్ నాయకులు కే చిరంజీవి తెలిపారు.




# వైకుంఠం జ్యోతి కి ఇన్చార్జి ఇచ్చి నందుకు మొక్కు తీర్చుకున్నాను





**చిప్పగిరి, జనవరి, 03,( రిపబ్లిక్ న్యూస్)**
ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి ఇన్చార్జిగా వస్తే వైకుంఠం వీరాభిమాని రామదుర్గం గ్రామానికి చెందిన మాజీ ఎన్నారై వెంకట్ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి మొక్కు తీర్చుకుంటానని మొక్కు కున్నాడని తెలిపారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సోమవారం రోజున ఆ మొక్కను శ్రీవారి పాదాల మెట్ల నుంచి కాలినడకన నడుచుకుంటూ మొక్కు తీర్చుకున్నా నని, వైకుంఠం వీరాభిమాని మాజీ ఎన్ఆర్ఐ వెంకట్ వైకుంఠం జ్యోతి, వైకుంఠ శివప్రసాద్, వైకుంఠం దినేష్, వైకుంఠం శ్రీరాములు, వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలూరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చేకూర్చాలని ఆ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం

## - మహిళా పై కేసు నమోదు



**మంత్రాలయం, ఫిబ్రవరి, 3,(రిపబ్లిక్ న్యూస్):** మండలం లోని మాధవరం చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో కర్ణాటక మధ్యాన్ని పట్టుకున్నారు. మంగళవారం ఉష అనే మహిళ కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం తెస్తుండగా మాధవరం చెక్‌పోస్టు దగ్గర సీఐ ప్రసాద్ రావు, తన సిబ్బంది తో వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో పట్టుకున్నారు. ఆమె వద్ద ఒక బాక్స్ కర్ణాటక మద్యం ను స్వాధీనం చేసుకొని, వ్యక్తిని అరెస్టుచేశారు. ఎమ్మిగనూరు కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ హనుమేష్ గుల్నాజ్ పోలీస్ రమణ లు ఉన్నారు.

# జోరుగా సాగుతున్న సిసి రోడ్డు పనులు

**మంత్రాలయం, ఫిబ్రవరి, 3,(రిపబ్లిక్ న్యూస్):**
మంత్రాలయం మండలం చెట్నహళ్లి గ్రామంలో మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి, ఆదేశాల మేరకు రెండవ ఫేస్ సి సి రోడ్డు పనులు జోరుగా సాగుతున్న పనులు ఆ కాలనీవాసులు ఆనంద వ్యక్తం చేసినట్లు మంత్రాలయం సొసైటీ డైరెక్టర్ చాపల నాగేష్ విలేకరులకు తెలిపారు ఈ కార్యక్రమంలో చట్నీహళ్లి తెలుగుదేశం గ్రామస్తులు తదితరులు ఉన్నారు



# రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై జగన్ దొంగ దీక్షలను ఖండించిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

## రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల్లో కూటమి ప్రభుత్వం రికార్డు పురోగతి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 3)**
పోతిరెడ్డిపాడు సమీపంలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై వైసీపీ నాయకులు చేపట్టబోయే దొంగ దీక్షలకు ముందుగానే కూటమి ప్రభుత్వం దీటుగా స్పందించిందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. కర్నూలు మండలం రుద్రవరం గ్రామంలోని ఎచీూా కాలువ వద్ద కాలువలో ప్రవహిస్తున్న నీటి ప్రవాహాన్ని సాక్షిగా పెట్టుకుని జగన్ కుట్ర రాజకీయాలను ఆయన తీవ్రంగా ఎండగట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వం రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై దొంగ దీక్షలకు సిద్ధమవుతుండగా, ప్రజలు ఇలాంటి డ్రామాలను నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడుల్లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని విమర్శించారు. అదే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 19 నెలల్లోనే రూ.8 వేల కోట్లను రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు వెచ్చించిందన్నారు.



తాను రాయలసీమ వాదినని చెప్పుకునే జగన్, ఐదేళ్లపాటు రాయలసీమకు తీరని ద్రోహం చేసి, నేడు దీక్షల పేరుతో రాజకీయ నాటకాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం హంద్రీనీవా ప్రాజెక్టును రూ.3,780 కోట్లతో పూర్తి చేసి సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించిందని తెలిపారు.
జగన్ ప్రభుత్వ కాలంలో ఇసుక దోపిడి కారణంగా అన్నమయ్య ప్రాజెక్ట్ గేట్లు కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. అలాగే తుంగభద్ర డ్యాం గేట్ల మరమ్మతులకు నిధులు ఇవ్వకపోవడం వల్ల 19వ క్రెస్ట్ గేట్లు కొట్టుకుపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు చొరవతో క్రాస్ ప్రోగ్రామ్‌లా పనులు చేపట్టి కేవలం ఐదు రోజుల్లో గేట్లను మరమ్మతు చేసి 40 టీఎంసీల నీటిని కాపాడగలిగిందన్నారు. ప్రస్తుతం తుంగభద్ర గేట్ల రిమోట్ కంట్రోల్ సిస్టమ్ పనులు రూ.54.42 కోట్లతో కొనసాగుతున్నాయని తెలిపారు.
కూటమి ప్రభుత్వ పాలనలో రాయలసీమలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు జలకళతో కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. మొత్తం 464 టీఎంసీల నిల్వ సామర్థ్యానికి గాను ప్రస్తుతం 366 టీఎంసీల నీటిని నిల్వ చేసి రికార్డు సృష్టించామన్నారు. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరునగరి, వెలుగోడు రిజర్వాయర్, కేసి కెనాల్, అవుకు, బ్రహ్మ సాగర్ వంటి ప్రాజెక్టుల వెనుక ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు సంకల్పం, నిబద్ధత స్పష్టంగా కనిపిస్తాయన్నారు. రాయలసీమను "రత్నాల సీమ"గా మార్చడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని, జగన్‌లా రాయలసీమకు ద్రోహం చేయడం కూటమి ప్రభుత్వ విధానం కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బుర్ర వెంకటేష్, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# కూడళ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## ట్రాఫిక్ రద్దీ తగ్గింపే లక్ష్యం - నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 3)**
కర్నూలు నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను నియంత్రించి వాహన రాకపోకలను సులభతరం చేయడమే లక్ష్యంగా కూడళ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో ఆధునిక హంగులతో కూడళ్లను ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని శివాజీ మహారాజ్ ఛత్రపతి (వై.జంక్షన్) కూడలిని కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగర ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కూడళ్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ కూడలిని రూ.54 లక్షల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు.
అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో పాటు నిర్ణీత గడువులో పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, డీసీపీ వెంకటరమణ, డీఈఈ గిరిరాజ్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, టీపీఈ ఖాసీం తదితర అధికారులు పాల్గొన్నారు.







# సిపిఎస్ రద్దుచేసి,ఓ పి ఎస్ పునరుద్ధరించాలి



**చిప్పగిరి, జనవరి,03 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయాలని ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భంగి శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిని చిప్పగిరిలో తన నివాస గృహంలో ఉద్యోగ సంఘాలు నాయకులు కలిసి సమస్యలతో కూడిన డిమాండ్ల వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఉద్యోగుల సంఘాల జిల్లా అధ్యక్షుడు భంగి శ్రీధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిందని తెలియజేశారు. 2026 ,27 ఆర్థిక సంవత్సర బడ్జెట్లో ప్రతిపాదనలో ప్రభుత్వం స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఆర్థిక సంవత్సర బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి సిపిఎస్, జిపిఎస్ జిపిఎస్ విధానాలను ఉన్న సమీక్షించి సంవత్సరం లోపల ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చి ఇంతవరకు ప్రకటించలేదని ఆరోపించారు. నేటి నుండి జరిగే బడ్జెట్ సమావేశాల్లో ఉద్యోగ సంఘాల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిని ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి కోరారు. దీంతో ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ కల్లిబల్లి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులను పట్టిపీడిస్తూ వారి పని వారు చేయకుండా మనోవేదనకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. ఉద్యోగుల సమస్యలను కచ్చితంగా అసెంబ్లీలో ప్రస్తావిస్తానన్నారు. ఎప్పుడు పిలిచినా ఇక్కడికి రమ్మన్నా ఉద్యోగుల కోసం తాను ముందుండి వాళ్లకు మీ పోరాటంలో భాగస్వామ్యం అవుతారని తెలిపారు. కచ్చితంగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి వారికి రావాల్సిన జీతాలు తదితర వేతనాలు ప్రభుత్వం చెల్లించేంతవరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం సెక్రెటరీ సురేష్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మురళీధర్ నాయుడు, ఆలూరు ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు శశికళ, ప్రధాన కార్యదర్శి నగర డోన రాజన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పద్మావతి, సౌభాగ్య, ఈరమ్మ, సీనియర్ అసిస్టెంట్ శంకరాచారి, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు

# ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ఆపాలి

## ఓర్వకల్ మండల సిఐటియు మండల కార్యదర్శి జి శ్రీధర్





**ఓర్వకల్ ప్రతినిధి, ఫిబ్రవరి 3, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** మంగళవారంరోజు ఓర్వకల్ మండలంలోని డిప్యూటీ తహసిల్దార్ సతీష్ కి సమ్మె నోటీస్ అందజేయడం జరిగింది, హుసేనాపురం నన్నూరు పిహెచ్సి సెంటర్లలో డాక్టర్ కె రేఖ కి డాక్టర్ ఆర్ నాగరాజు కి సమ్మె నోటీసులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ షాజహాన్ జి శ్రీధర్ వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 12 తారీకునా జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను అంగన్వాడి వర్కర్స్ అలాగే ఆశా వర్కర్స్ కలిసి సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునివ్వడం జరిగినది అనంతరం అంగన్వాడి వర్కర్స్ ఓర్వకల్ బస్ స్టాండ్ లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది, అంగన్వాడీ వర్కర్స్ కు ఆశలకు కనీస వేతనం ఇవ్వడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ అమ్మకాన్ని ఆపాలని వారు చెప్పారు సంక్షేమ పథకాల అమలు చేయాలని వారు కోరారు ఐసిడిఎస్ ను ఏ రూపంలోనూ ప్రైవేటీకరించరాదు రిటైర్డ్ అయిన వెంటనే పెన్షన్ 10000 రూపాయలు అమలు చేయాలని వారు చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజు అంగన్వాడి వర్కర్స్ కృష్ణవేణి భారతి, సుశీల, మహేశ్వరి జయలక్ష్మి ఆశ వర్కర్స్ శోభారాణి, శ్యామల, వరలక్ష్మి, రాజేశ్వరి, సునీత, సావిత్రి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు

# జోగిపేట 13వార్డ్ కాంగ్రెస్ పార్టీ బీఫారమ్ అందజేత.

## కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి డాకూరి శివశంకర్.



**అందోల్ ఫిబ్రవరి 3( రిపబ్లిక్ న్యూస్ )** అందోల్ జోగిపేట కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి సురేందర్ గౌడ్ మంగళవారం కాంగ్రెస్ పార్టీ బీఫారమ్లను ఆయన మున్సిపాలిటీలో పోటీచేయన్నున్న అభ్యర్థులకు అందజేశారు. అందోల్ జోగిపేట మున్సిపాలిటీకి చెందిన అందోల్ జోగిపేట మున్సిపాలిటీకి చెందిన 13వార్డు అభ్యర్థి డాకూరి శివశంకర్ కీ పార్టీ బీఫారమ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాకూరి శివశంకర్, కిష్టారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, సురేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులకు బీఆర్ఎస్ పార్టీ బీఫారమ్లు అందజేసిన చంటి క్రాంతి కిరణ్





అందోల్ జోగుపేట మున్సిపల్ ఎన్నికల బరిలో ఉన్న బి ఆర్ఎస్ 4వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా బి ఫారం సమర్పిస్తున్న మాధవి బలరాం

**అందోల్ ఫిబ్రవరి 3( పబ్లిక్ న్యూస్ )** అందోల్ జోగిపేట బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మంగళవారం బీఆర్ఎస్ పార్టీ బీఫారమ్లను ఆయన మున్సిపాలిటీలో పోటీచేయన్నున్న అభ్యర్థులకు బి ఫారమ్ అందజేశారు. ఈ సందర్భంగా అందోల్ నియోజకవర్గ పరిధిలోని అందోల్ జోగిపేట మున్సిపాలిటీకి చెందిన 20 వార్డులు, అందరు అందోల్ జోగిపేట మున్సిపాలిటీకి చెందిన 20వార్డుల అభ్యర్థులకు బీఆర్ఎస్ పార్టీ బీఫారమ్లు అందజేశారు. సంబంధించిన బీఆర్ఎస్ పార్టీ బాధ్యతలను ఆయా పార్టీ ఇంచార్జలకు అధికారికంగా అప్పగించారు. ఈ కార్యక్రమంలో పట్లూరి శివశేఖర్, రామా గౌడ్, చాపల వెంకటేశం, వినోద్ రెడ్డి, మల్కాల బలరాం, నాగరత్నం గౌడ్, రొయ్యల సత్యం, డిబి నాగభూషణం, మున్సిపాలిటీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అమరావతికి భారీ నిధులు

## బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్



**గుత్తి ఫిబ్రవరి 03 (రిపబ్లిక్ న్యూస్ )** గుత్తి మండల పరిధిలోని తొండపాడు గ్రామంలో వెలిసిన బొలికొండ రంగనాథ స్వామిని మంగళవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం గుత్తి పట్టణంలోని తాడిపత్రి రోడ్డు నందుగల బిజెపి కార్యాలయంలో గుత్తి బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ..భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచస్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు కవితా శర్మ, నారాయణరెడ్డి, గుత్తి మైనారిటీ పట్టణ అధ్యక్షుడు వలి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు ప్రేమ్ కుమార్, నూరుల్లా హసన్ భాష, చేనేత సెల్ మాజీ జిల్లా కన్వీనర్ మనోహర్, గుత్తి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఓబులయ్య,బిజెపి నాయకులు మనోజ్, బాలకృష్ణ పాల్గొన్నారు.

# మొగిలిపేట ప్రమాద బాధితులను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు



**మల్లాపూర్ ఫిబ్రవరి 3 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో నలుగురు వ్యక్తులు మృతి చెందగా పలువురు గాయపడ్డారు. అయితే విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు హుటాహుటిన మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదంలో గాయపడిన బాధితులతో మాట్లాడి వారికి భరోసా అందించారు. ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో నలుగురు వ్యక్తులు మృతి చెందడం పట్ల విచారం వ్యక్తం చేశారు. మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# తిరుమల లడ్డూ విషయంలో దుష్ప్రచారం తగదు

## అసత్య ఆరోపణలు చేసిన వాళ్లపై చర్యలు తీసుకోండి

### టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో వైసీపీ నేతల ఫిర్యాదు -కూటమి ప్రభుత్వ కుట్రలను భక్తులు గమనించాలి



**అనంతపురం క్రైమ్, ఫిబ్రవరి 03,(రిపబ్లిక్ న్యూస్):** పవిత్రమైన తిరుమల లడ్డూ విషయంలో అసత్య, ఆధారరహిత ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కోరారు. ఈ మేరకు మంగళవారం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, వైసీపీ బీసీ సెల్ అనంతపురం నగర అధ్యక్షులు లక్ష్మన్నలు ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సీపీ నాయకులతో కలిసి నగరంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు అందజేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ తదితరులు రాజ్యాంగ బద్ధమైన, కార్యనిర్వాహక పదవుల్లో ఉండి తిరుమల తిరుపతి దేవస్థానాల " లడ్డూ ప్రసాదంలో " జంతు కొవ్వు, ఆవు కొవ్వు, చేప నూనె కల్తీ జరిగిందని నిర్ధారణలేని ఆరోపణలు చేశారని తెలియజేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలతో కూడిన పెన్‌డ్రైవ్‌ను ఎస్ఐ రామకృష్ణకు అందజేశారు. తిరుమల లడ్డూకు సంబంధించి ల్యాబ్ నివేదికలు, తుది విచారణ ఫలితాలు, చట్టపరంగా స్థిరపడిన ఆధారాలను ప్రజల ముందు ఉంచకుండా ఆధారరహిత వ్యాఖ్యలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ తరహా ప్రకటనలు చేయడం వల్ల సామాన్య ప్రజలు, హిందువుల మనోభావాలు దెబ్బతిన్నట్లు తెలిపారు.

**లడ్డు ప్రసాదం పవిత్రతను కాపాడండి**

లడ్డు ప్రసాదం పవిత్రతను ప్రశ్నించే విధంగా చేసిన ఆరోపణలు ప్రజా భావోద్వేగాలు, మత సామరస్యం, సామాజిక శాంతిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తెలియజేశారు. సీఎం, డిప్యూటీ సీఎం ప్రకటనల కారణంగా భక్తులు, ప్రజలు వర్గాలుగా విడిపోయి, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో తీవ్ర వాగ్వాదాలు, ఘర్షణలు చోటు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. తిరుమల లడ్డూ విషయంలో నిజంగా ఏదైనా అనుమానం, ఆందోళన ఉంటే దానిని చట్టబద్ధమైన విధానాలు, గోప్య విచారణ, అర్హత కలిగిన చట్టబద్ధ సంస్థల ద్వారా మాత్రమే పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. అలాకాకుండా సంచలనాత్మక ప్రజా ప్రకటనలు, మీడియా బ్రీఫింగ్‌ల ద్వారా చేయడం తగదని తెలిపారు. తిరుమల లడ్డూ విషయంలో వచ్చిన ఆరోపణలపై సుప్రీంకోర్టు సీబీఐ నేతృత్వంలో దర్యాప్తు చేయాలని ఆదేశించిందని గుర్తు చేశారు. దర్యాప్తు సంస్థ విచారణలో తిరుమల ప్రసాదంలో ఎలాంటి జంతు కొవ్వు కలపలేదని ల్యాబ్ నివేదికలో పేర్కొన్న విషయాన్ని ఎస్ఐ రామకృష్ణకు వివరించారు.

**భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు**

జనవరి 30 న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, కొంతమంది టీటీడీ బోర్డు సభ్యులతో కలిసి ఒక ప్రెస్ మీట్ నిర్వహించారన్నారు. సీబీఐ సిట్ దాఖలు చేసిన అదనపు చార్జ్‌షీట్ వెలుగులోకి వచ్చిన అనంతరం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ఆయనతో సంబంధం ఉన్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని అవమానకర, అసత్య ప్రచారాలు చేయడమే కాకుండా భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నారని తెలిపారు. తాము అందజేసిన ఫిర్యాదును నమోదు చేసి ప్రజా వేదికల్లో అందుబాటులో ఉన్న వీడియో ప్రకటనలతో పాటు సంబంధిత సమాచారాన్ని పరిశీలించి, ప్రజా శాంతి, సామరస్యం, క్రమశిక్షణకు మరింత భంగం కలగకుండా చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఆధారాలు లేకుండా ప్రకటనలు చేసిన వారిపై చర్యలు**

వాసంతి సాహిత్య, నరసింహులు, లక్ష్మన్నతో పాటు మేయర్ వసీం, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు సాకే చంద్రలేఖ మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను భక్తులు గమనించాలని తెలిపారు. తిరుమల లడ్డూ విషయంలో సీబీఐ సిట్ నివేదిక వచ్చాక ప్రజలను తప్పుదోవపట్టిస్తూ అవాస్తవాలతో ఫ్లెక్సీలు వేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మతపరమైన అంశాలపై సరైన ధ్రువీకరణ, చట్టబద్ధ ఆధారాలు లేకుండా బాధ్యతారహితంగా ప్రకటనలు చేసిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు మరోసారి అలాంటి ప్రకటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

**వైసిపి పార్టీ ప్రముఖులు, మహిళా నాయకురాళ్లు**

కార్యక్రమంలో వైసీపీ అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, ఓబిరెడ్డి, సైఫుల్లా బేగ్, కార్పొరేటర్లు శ్రీనివాసులు, గురు శేఖర్ బాబు, సంపంగి రామాంజనేయులు, కమల్ భూషణ్, అనిల్ కుమార్ రెడ్డి, రాజేశ్వరి , వై.లక్ష్మీదేవి, దుర్గాదేవి, లావణ్య, హసీనా, అబూసులెహా, రహంతుల్లా, ఇషాక్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెన్నోబులేసు, బూత్ కమిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, వైయస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలుమూరు శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ నేతలు సుబ్బయ్య, చింతకుంట మధు, సాకే కుల్లాయిస్వామి, నాగార్జున రెడ్డి, రవీంద్ర, సుకేశ్, రాజు, పవన్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్, జగదీష్, కిశోర్, రామచంద్ర, బింధుప్రియ, నరసింహారెడ్డి, వినిత్, తనిషా, ఉదయ్, ఫయాజ్, దాదా ఖలందర్, దాదు, షంషుద్దీన్, మహబూబ్ బాషా, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాత నగరంలో గ్యాస్ సిలిండర్ పేలుడు

### బండి మెట్ట అంబ భవాని ఆలయం సమీపంలోని ఇంట్లో అగ్ని ప్రమాదం నలుగురికి గాయాలు





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 3)**

కర్నూలు పాత నగరంలోని బండి మెట్ట అంబ భవాని ఆలయం సమీపంలో ఉన్న ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. శివ మాల ధరించిన భక్తులకు భిక్ష ఏర్పాటు చేసే క్రమంలో గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్ మారుస్తుండగా ఈ ఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు.రెగ్యులేటర్ మారుస్తున్న సమయంలో పక్కనే వెలుగుతున్న దేవుడి దీపం దాటికి గ్యాస్ లీక్ కావడంతో ఒక్కసారిగా సిలిండర్‌లో మంటలు చెలరేగాయి. ప్రమాదంతో ఇంట్లో ఉన్నవారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ఈ అగ్ని ప్రమాదంలో నలుగురు గాయపడగా, వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భారీ ఆస్తి నష్టం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ట్రాక్టర్ బోల్తా నలుగురు మృతి

### మరో ఎనిమిది మందికి గాయాలు



**మల్లాపూర్ ఫిబ్రవరి 3 (రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామ శివారులో మంగళవారం ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో నలుగురి మృతి చెందగ మరో ఎనిమిదిగురికి గాయలైనట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గంగాధర్ అనే రైతుకు చెందిన తోటలో పసుపును రిక్కడానికి మొగిలిపేట గ్రామనికి చెందిన పది మంది మహిళలు, ఇరువురు బాలికలు వెళ్లినారు. పనులు ముగించుకొని తిరిగి ట్రాక్టర్లో ఇంటికి వస్తుండగా ట్రాక్టర్ అదుపు తప్పి పొలంలోకి దూసుకు పోయి బోల్తా పడింది. సమాచారం తెలుసుకున్న ఇరుగు పొరుగు రైతులు వెంటనే సహాయక చర్యలు చేబట్టి ట్రాలీ కింద చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మంగళరాపు లలిత (45), సంపంగి సాయమ్మ (38), పెద్దిరెడ్డి గంగు( 45), రొడ్డ వైష్ణవి( 13) లు తీవ్రంగా గాయపడి సంఘటన స్థలంలోనే మృతి చెందారు.

## ప్రమాద బాధితులను ఆసుపత్రిలో పరామర్శించిన ఎమ్మెల్యే





**మల్లాపూర్ ఫిబ్రవరి 3 (రిపబ్లిక్ న్యూస్)**మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో ట్రాక్టర్ బోల్తాపడి నలుగురు మృతి చెందగా పలువురు గాయపడ్డారు..విషయం తెలుసుకున్న కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ హుటాహుటిన మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు..ఈ ఘటన పట్ల ఎమ్మెల్యే తీవ్ర విచారం వ్యక్తం చేశారు..గాయపడిన బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు..

# ‘ఛలో పోతిరెడ్డిపాడు’ పోస్టర్లు ఆవిష్కరణ

**అనంతపురం క్లాక్ టవర్, ఫిబ్రవరి 03,(రిపబ్లిక్ న్యూస్):**

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలన్న డిమాండ్‌తో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ‘ఛలో పోతిరెడ్డిపాడు’ కార్యక్రమం చేపట్టారు.ఈనెల 5న నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని పోతిరెడ్డిపాడు గ్రామం వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ‘ఛలో పోతిరెడ్డిపాడు’ పోస్టర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి.. ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ తదితరులు ఆవిష్కరించారు.




**రూ.3700 కోట్లతో వైసీపీ పాలనలోనే పనులు ప్రారంభం**

అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను పరిరక్షిస్తూ 9.6 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడం కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ‘రాయలసీమ ఎత్తిపోతల పథకం’ ప్రారంభించారన్నారు. తెలంగాణ తరహాలోనే శ్రీశైలంలో 800 అడుగుల నీటి మట్టం నుంచి రోజుకు 3 టీఎంసీలు చొప్పున పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దిగువన కుడి ప్రధాన కాలువలోకి నీటిని ఎత్తిపోసేలా దాదాపు రూ.3700 కోట్లతో వైసీపీ పాలనలోనే పనులు ప్రారంభం అయ్యాయన్నారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో రాయలసీమ జిల్లాలకు తాగునీరు, సాగునీరు అందించాలన్న లక్ష్యంతో హంద్రీనీవా పనులు సాగాయని,పోతిరెడ్డి హెడ్ రెగ్యులేటర్‌ను 10 వేల క్యూసెక్కుల నుంచి 44 వేల క్యూసెక్కులకు పెంచారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 40 వేల నుంచి 80 వేల క్యూసెక్కులకు పెంచారు.

**రహస్య ఒప్పందంతో చంద్రబాబు పనులను ఆపేశారు**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులకు చంద్రబాబు సమాధి కట్టారన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జరిగిన రహస్య ఒప్పందంతో రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను చంద్రబాబు ఆపేశారు. ఈ విషయాన్ని స్వయంగా రేవంత్‌రెడ్డే చెప్పారు. వైఎస్ జగన్ రాయలసీమకు నీటిని అందించాలన్న సంకల్పంతో రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు చేపడితే.. చంద్రబాబు మాత్రం పనులు ఆపేసి రాయలసీమకు ద్రోహం చేస్తున్నారు.

**నంద్యాల జిల్లాలోని పోతిరెడ్డిపాడులో బహిరంగ సభ**

హంద్రీనీవా వెడల్పుతో పాటు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు చేపట్టాలన్న డిమాండ్‌తో ఈనెల 5న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలోని పోతిరెడ్డిపాడులో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు**

కార్యక్రమంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, సాకే చంద్రశేఖర్, ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, మహాలక్ష్మి శ్రీనివాసులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెన్నోబులేసు,శ్రీదేవి జిల్లా మహిళా అధ్యక్షురాలు, భారతీ జనరల్ సెక్రెటరీ,కృష్ణవేణి అది మహిళా అధికార ప్రతినిధి, రాధా యాదవ్ మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ, శోభ రాణి ఎస్సీ సెల్ సెక్రెటరీ, ప్రసన్న టౌన్ జనరల్ సెక్రెటరీ, చంద్రలేఖ నగర మహిళా అధ్యక్షురాలు,కమ్రతా బాద్ జ,రాజేశ్వరి కార్పొరేటర్, జయమ్మ సెక్రటరీ, మల్లె మీద నరసింహులు వైయస్సార్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పిరేషనల్ బ్లాకు పై అవగాహన సదస్సు,




**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 3 రిపబ్లిక్ న్యూస్.**

మండల కేంద్రం రైల్వే కోడూరు లోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఆస్పిరేషనల్ బ్లాక్ సంపూర్ణతా అభియాన్ 2.0 పై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమం రైల్వేకోడూరు మండల ఆస్పిరేషనల్ బ్లాక్ కోఆర్డినేటర్ చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది, ఐసిడిఎస్, వ్యవసాయ, ఆరోగ్య, అనిమల్ హస్బండ్రీ, ఎస్ హెచ్ జి, ఆర్ డి డబ్ల్యూహెచ్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొనడం జరిగినది ఆయా శాఖల పనితీరు అవగాహన పురోగతి, సమాచారం తెలియజేయడం జరిగినది, ఐసిడిఎస్ అధికారి మాట్లాడుతూ ఆరోగ్యం పౌష్టికాహారం వ్యవసాయ జలవణులు ఆర్థిక నైపుణ్య అభివృద్ధి మరియు ప్రాథమిక మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం వంటి విషయాలపై సదస్సులో తెలియజేశారు సమగ్రత సహకారం పోటీ తత్వం ద్వారా అభివృద్ధిని సాధించవచ్చని అన్నారు అందరి చేత విశ్వాసం స్ఫూర్తి వెనుకబడిన ప్రాంతాలను ఇతర ప్రాంతాలతో సమానంగా తీసుకురావడానికి ఈ ఆస్పిరేషనల్ ప్రోగ్రాం ఉపయోగపడుతుందని ఆమె అన్నారు, ఆహారం చిరుధాన్యాలు వంటలు వాటి యొక్క ప్రాముఖ్యతను గురించి ఆమె తెలియజేశారు అనంతరం అన్ని శాఖల అధికారులు స్థానిక ప్రజలు అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, ఏవో చంద్రబాబు, ఐసిడిఎస్ సిడిపిఓ,ఎస్ రేణుక, ఎస్ హెచ్ జి వసుంధర, ఎంఈఓ సురేష్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్, ఏపీ డిపిఓ, సరళ దేవి, సూపర్వైజర్ చిన్నయ్య మరియు అంగన్వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది,





# గ్రామాలలో పందుల స్వైర విహారం

## ఆందోళనలో గ్రామస్తులు.

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 3 రిపబ్లిక్ న్యూస్.**

నానాటికి ఓబులవారిపల్లి పంచాయతీ పరిసర గ్రామాలలో పందులు స్వైరవిహారము చేస్తున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

పెరిగిపోతున్న పందుల దాడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులు

మండల కేంద్రమైన ఓబులవారిపల్లి పంచాయతీ పరిసర గ్రామాలలో రోజురోజుకు పెరిగిపోతున్న పందుల దాడి, మరియు ఉత్పత్తి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులు, ఒకవైపు ఊరపందులు, మరొకవైపు అడవి పందులు రెండు కలిసి రాత్రి పగలు తేడా లేకుండా తిరుగుతూ ఉంటే చిన్నపిల్లలు వృద్ధులు వికలాంగులు బయటికి రావాలంటేనే భయమేస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అంతేకాకుండా ఎక్కడబడితే అక్కడ గుంతలలో పందులు పొర్లాడడం వలన దుర్వాసన వచ్చే విధముగా ఆ నీరు కుళ్ళిపోవడం, ఆ నీటిపై ముసిరిన దోమలు పిల్లలు, పెద్దలు తేడా లేకుండా దాడి చేసి కాటు వేయడంతో విష జ్వరాలు సంభవిస్తున్నాయని, ఆ గ్రామంలోని ప్రజలు పిల్లలు పెద్దలు నానా అవస్థలు పడుతున్నట్లు ఆ గ్రామాల ప్రజలు తెలియజేశారు పలు మార్లు స్థానిక రాజకీయ నాయకులకు పంచాయతీ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపోయిందని ఆవేదన చెందారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు రాజకీయ నాయకులు చొరవ చూపి స్పందించి పందుల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు, ఓబులవారిపల్లిలోని కల్లాల మిట్ట, పోస్ట్ ఆఫీస్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మర్రి చెట్టు, ఓల్డ్ ఎమ్మార్వో ఆఫీస్, పుటికవారిపల్లి, బొంతువారిపల్లి, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక గ్రామాలు పందుల బారిన పడి ఎంతో అసౌకర్యానికి లోనవుతున్నమని బాధను వ్యక్తం చేశారు, అధికారులు స్పందించి పందుల బారి నుండి గ్రామంలోని పిల్లలు పెద్దలు వృద్ధులు వికలాంగులు అందర్నీ కాపాడవలసినదిగా కోరుతున్నామని అన్నారు





ప్రజ రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



# ఎపిలో కల్తీ నెయ్యి మంటలు !

**అమరావతి,జనవరి, 03,( రిపబ్లిక్ న్యూస్)**
తిరుమల కల్తీ నెయ్యి రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి. విమర్శలు, ప్రతి విమర్శలు కాస్తా దాడుల వరకు పోయాయి. పరస్పర విమర్శలు కూడా హద్దులు దాటాయి. ఇళ్లను తగులబెట్టడం, ఇళ్లపై దాడులు చేయడం వంటి దారుణాలు చూస్తున్నాం. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలాంటివి చూశాం. ఇప్పుడు చంద్రబాబు పాలనలోనూ ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ఫరవాలేదు. కానీ దాడులకు తెగించడం మాత్రం సరికాదు. జోగిరమేశ్ ఇంటిపై పెట్రో బాంబు విసిరి తగులబెట్టే యత్నం చేయడం వాంఛనీయం కాదు. అలాగే అంబటి రాంబాబు ఇంటిపైనా దాడిచేసి కారును, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. గతంలో నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపైనా దాడికి తెగించారు. ఇదంతా ప్రజాస్వామ్యంలో వాంఛనీయం కాదు. ఇలాంటి దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో కూటమి నేతలు చెప్పాలి. ఓ రకంగా చెప్పాలంటే తిరుమల లడ్డూకు సంబంధించి కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంలో తాజాగా సిబిఐ ఇచ్చిన నివేదక ఆజ్యం పోసిందని చెప్పాలి. కల్తీ జరగలేదని సిబిఐ చెప్పినట్లుగా వైసిపి నేతలు చేస్తున్న ప్రచారం కూడా పరాకాష్టకు చేరింది. తిరుమల దేవదేవుడిని మోసం చేయడంలో అందరూ ముందున్నారు. తిరుమల శ్రీవారిని దోచుకునేందుకు అందరూ ప్రయత్నించారు. దేవుడి



డబ్బుపై కన్ను పడిన వైకాపా అక్కడ చేయని ఘోరం లేదు. ఇకపోతే కల్తీనెయ్యిపై విచారణ సాగుతోంది. సిట్ అన్నింటిని పరిగణించి దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఇవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా బదిలీ చేశారు. అయితే ఈ వ్యవహారంలో పరస్పర దూషణలు, దాడుల వరకూ వెళుతున్న తీరు మాత్రం సభ్యసమాజం సిగ్గుపేడేలా చేసింది. అసలు కల్తీ తీవ్రతపైన సిబిఐ వెల్లడించిన విస్తృతాంశాలను వదిలేసి ఒక్క అంశమే తీసుకుని తాము నిర్ధోషులమని చెప్పుకోవడానికి వైసిపి నేతలు రెచ్చిపోయి చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీసిందని చెప్పాలి. అలాగే మాజీ సిఎం జగన్ కూడా తిరుమల వ్యవహారాన్ని చాలా చిన్నదిగా చేసి మాట్లాడిన తీరు కూడా సగటు భక్తుడి మనోభావాన్ని దెబ్బతీసింది. ఈ రెండు పార్టీల కుమ్ములాటల్లో ప్రజాసమస్యలన్నీ పక్కదోవ పట్టడం రోజూ చూస్తున్నాం. రాష్ట్రంలో ఎవరు అధికారంలో వున్నా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఇది సహజంగా మారింది. కానీ కల్తీ నెయ్యి అంశం మాత్రం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నది నిజం. వేలకోట్లకు అధిపతిగా ఉన్న దేవదేవుడి లడ్డూ ప్రసాందం కల్తీనెయ్యితో తయార య్యిందన్న వార్త ఇప్పటికీ జీర్ణించుకోలేనిదిగా మారింది. గతంలో ఆనాటి ప్రధానార్యకులు రమణదీక్షితులు పింక్ డైమండ్లు మాయం అయ్యాయని అన్నారు. ఆలయ భూములు, పూజా పద్ధతులు, నియామకాలతో సహా చాలా సమస్యలు వివాదం అయ్యాయి. వైకాపా హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీయడం వంటి ఆరోపణలు ముందుకొచ్చాయి. 2024 మేలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారి తిరుమల సందర్శనలోనే అన్నీ ప్రక్షాళన చేస్తానని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్యామలరావును నియమించారు. ఆ తరవాత తిరుమల లడ్డూ కోసం ఉపయోగించే నెయ్యిలో 'జంతువుల కొవ్వును వాడే పరిస్థితికి వచ్చారని' ఆరోపించడంతో దుమారం చెలరేగింది. జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలిసినట్టు తేలిందని ప్రకటించడమేగాక టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై ప్రభుత్వం సిట్‌ను నియమించడం, నెలాఖరుకల్లా సిట్ రంగంలోకి దిగి దర్యాప్తు మొదలెట్టడం జరిగి పోయాయి. ఈ క్రమంలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చంద్రబాబు నియమించిన సిట్‌తో కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కేసు వేశారు. విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఏ దర్యాప్తు లేకుండా లడ్డూలో కొవ్వు కలిసిందని ఆరోపించి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమేమిటని తీవ్రంగా ఆక్షేపించింది. దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని హితవు చెప్పింది. సిబిఐ మొత్తం 12 రాష్ట్రాల్లో అనేక మందిని విచారించింది. ఛార్జిషీటులో 36 మందిని నిందితులుగా పేర్కొంది. ఉత్తరాఖండ్‌లోని భోలే బాబా డెయిరీ నడిపే విపిన్ జైన్, పోమిల్ జైన్‌లను ప్రధాన కారకులుగా తేల్చింది. మొత్తం మీద రాజకీయంగా పాలక పార్టీలు ఏవైనా కొండ మీద అవినీతి సాగుతున్నదని దీన్నిబట్టి తెలుస్తున్నది. నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, అసలది నెయ్యి కాదని తేల్చి చెబుతూనే కొవ్వు కలిపారనడానికి ఆధారం లేదని సిబిఐ నిర్ధారించడంతో యుద్ధం మొదలయ్యింది. తాము పరిశీలించిన నమూనాలలో నిజమైన నెయ్యి చాలా తక్కువగా వుందనీ, పామాయిల్, పామ్‌స్టెయ్రిన్, ఇతర కృత్రిమ పదార్థాలు రసాయనాలు కలిపారని స్పష్టం చేసింది. కొవ్వు కలిపినట్టు చెప్పే అవకాశాలు దాదాపు లేవని, పంది కొవ్వు కలిపిన ఛాయలు అసలే లేవని పేర్కొంది. భోలే బాబా డెయిరీ పాలు, నెయ్యి సేకరించిన దాఖలాలే లేవనీ, మొత్తం కల్తీ కృత్రిమ నెయ్యి తతంగమేనని దీంతో స్పష్టమయ్యింది. ఇదే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్న రీతిలో ఎగిరి గంతేసిన వైసిపి నేతలైతే జగన్‌తో సహా తమ తప్పే లేనట్టు మాట్లాడుతున్నారు. ప్రాయశ్చిత్త హోమాలు, ఆలయ సందర్శనలు చేపట్టారు. ఫ్లెక్సీల పంచాయితీలు తిట్ల స్థాయికి దిగజారుతున్నాయి. నెయ్యిలో కొవ్వు లేదన్నది నిజమేగానీ, అందులో రసాయనాలు కలిపి నెయ్యి పేరిట 200 కోట్ల రూపాయల పైన సరఫరా చేయడం మాత్రం నిజం అన్నది ఇక్కడ గమనించాలి. కల్తీ జరిగిందన్నది కూడా నిజం. ఎవరు అధికారంలో ఉన్నా తిరుమలలో దారుణాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ రాజకీయ విమర్శలను పరాకష్టకు చేర్చాయి. చివరాఖరుకు దాడుల వరకు వెళ్లాయి. ఇలాంటివి జరగడం సరికాదు. రేపు మరోకరు అధికారం లోకి వస్తే మరిన్ని దాడులు జరగవని చెప్పలేం. అందువల్ల ఇలాంటి దాడి రాజకీయాలను తిప్పి కొట్టాల్సిందే.

# ఎకరా భూమి కోసం దారుణం

**సవతితల్లి, సోదరుడి దారుణహత్య**

**హత్యలతో గ్రామంలో తీవ్ర విషాదం**

అనంతపురం,**జనవరి, 03,( రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లాలోని శింగనమల మండలం తరిమెల గ్రామంలో దారుణ ఘటన జరిగింది. ఆస్తి వివాదాల నేపథ్యంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అత్యంత అమానుషంగా హత్యకు గురయ్యారు. తరిమెల గ్రామానికి చెందిన నల్లప్ప అనే వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉన్నారు. నల్లప్ప మరణించిన తర్వాత ఆయనకు సంబంధించిన ఆస్తి పంపకాల విషయంలో మొదటి భార్య పిల్లలకు, రెండవ భార్యకు మధ్య గత కొంతకాలంగా తీవ్ర వివాదాలు నడుస్తున్నాయి. ఈ వివాదాలే ఇప్పుడు హత్య వరకు దారితీశాయి. నల్లప్ప రెండవ భార్య యల్లమ్మ(38) స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా పనిచేస్తున్నారు. యల్లమ్మ సహా ఆమె కుమారుడు చిన్నా(22)లను దారుణంగా చంపేశారు.

కొద్ది కాలం నుండి ఆ ఎకరా పొలంలో మాకూ సగం కావాలంటూ పెద్ద భార్య లక్ష్మీదేవి కొడుకులు ఇద్దరు ఎల్లమ్మతో గొడవ పడుతుండేవారు. ఆ గొడవల వల్ల




సోమవారం అర్ధరాత్రి సమయంలో ముందస్తు ప్లాన్‌తో ఎల్లమ్మ ఆమె కొడుకు చిన్న ఇద్దరు ఇంటిలో నిద్రిస్తున్నప్పుడు ఒక్కసారిగా లక్ష్మీదేవి కొడుకులు ఓంకార్, జగజ్జీవన్ ఇద్దరూ వేటకొడవళ్ళతో వచ్చి ఎల్లమ్మ కొడుకును నరికారు. ఎల్లమ్మను వెంటాడి ఆమె తల నరికి తలను తీసుకొని గ్రామంలో ఉన్న నాగుల కట్ట మీద పెట్టి ఎవరైనా రండిరా ..! అంటూ పెద్దగా కేకలు వేస్తూ
లక్ష్మీదేవి కుమారులు రెచ్చిపోవడంతో గ్రామ ప్రజలు భయపడి ఇంటిలో నుంచి బయటికి ఎవరు కూడా రాలేకపోయారు. విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడానికి గాలిస్తున్నారు. మొదటి భార్య కుమారులే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు ప్రాథమిక సమాచారం. భూమి లేదా ఇతర ఆస్తుల పంపిణీలో తలెత్తిన ఘర్షణలే ఈ జంట హత్యలకు ప్రధాన కారణమని పోలీసులు భావిస్తున్నారు. పోలీసుల విచారణ ప్రకారం.. హత్య సమాచారం అందిన వెంటనే పోలీసులు తరిమెల గ్రామానికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఈ రెండు హత్యలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ కలహాలు ప్రాణాలు తీసే స్థాయికి వెళ్లడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్తి కోసం కనికరం లేకుండా ప్రాణాలు తీయడం సమాజంలోని నైతిక విలువల పతనాన్ని సూచిస్తోంది. ఆస్తి తగాదాల నేపథ్యంలోనే ఈ హత్యలు జరిగినట్లు ప్రాథమికంగా తేలిందని పోలీసులు వెల్లడించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని జిల్లా పోలీసులు తెలిపారు.

# చంద్రబాబు, సోమిరెడ్డిలపై దుర్భాషలు

**మాజీమంత్రి కాకానికి పోలీసుల నోటీసులు**




నెల్లూరు,,**జనవరి, 03,( రిపబ్లిక్ న్యూస్)**
మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిపై మరోమారు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు అధికారులు నోటీసులు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో పరుష పదజాలంతో దుర్భాషలాడిన ఆరోపణలపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో నెల్లూరు రూరల్, పొదలకూరు, మనుబోలు పోలీస్ స్టేషన్లలో కాకాణిపై కేసులు నమోదయ్యాయి. సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే సోమిరెడ్డి తల్లిదండ్రులపైనా కాకాణి దుర్భాషలాడారు. ఈ నేపథ్యంలో పోలీసులు మంగళవారం కాకాణి నివాసానికి వెళ్లి, ఆయనతో మాట్లాడిన అనంతరం నోటీసులు అందజేశారు. ఈ కేసుల్లో విచారణకు సహకరించాలని, అవసరమైన వివరాలు అందించాలని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటనతో నెల్లూరు జిల్లాలో రాజకీయం మరింత వేడెక్కింది. పోలీసులు నోటీసులు ఇచ్చారని.. సాయంత్రమే విచారణకు రావాలని చెప్పారని మాజీ మంత్రి కాకాణి తెలిపారు. తాను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు గాను విచారణకు పిలిచినట్లు చెప్పుకొచ్చారు. అయితే, ఏ
అంశంలో తాను ఆరోపణలు చేశానో స్పష్టంగా చెప్పాలని పోలీసులను అడిగినట్లు తెలిపారు. ఏ అంశంలో విచారణకి రమ్మంటున్నారో చెబితే, వాటికి సంబంధించిన ఆధారాలు తీసుకువెళతానన్నారు. ఎఫ్ఐఆర్‌లో ఏ అంశం ఉందనేది స్పష్టత లేదన్నారు మాజీ మంత్రి. కేసుకు సంబంధించిన వివరాలు ఇస్తే, విచారణకు హాజరవుతానని కాకాణి గోవర్ధన్ స్పష్టం చేశారు.

-----

# విఎస్ఆర్ కంపెనీకి విమానయానశాఖ షాక్

**అజిత్ పవార్ విమాన ప్రమాదంపై డిజిసిఎ దర్యాప్తు**

**బ్యాలెన్స్ షీ, లాగ్ బుక్‌ను చెక్ చేయనున్న అధికారులు**



న్యూఢిల్లీ,,**జనవరి, 03,( రిపబ్లిక్ న్యూస్)**
మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) దర్యాప్తును ముమ్మరం చేసింది. వీఎస్ఆర్ వెంచర్స్‌పై స్పెషల్ ఆడిట్‌కు ఆదేశించింది. ఫిబ్రవరి 15వ తేదీలోగా ఆడిట్ పూర్తి చేసే అవకాశం కనిపిస్తోంది. ఆడిట్‌లో భాగంగా వీఎస్ఆర్ కంపెనీకి చెందిన బ్యాలెన్స్ షీట్స్, లాగ్ బుక్స్‌ను అధికారులు చెక్ చేయనున్నారు. ఈ చెకింగ్స్ ద్వారా ప్రమాదానికి గురైన విమానానికి సంబంధించిన మెయిన్‌టెన్స్ వివరాలు తెలుసుకో నున్నారు. ప్రోటోకాల్ ప్రకారం లాగ్ బుక్ ఫిల్ చేస్తున్నారా? లేదా గుర్తించనున్నారు. మరో వైపు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) కూడా ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తోంది.కాగా, అజిత్ పవార్ లియర్‌జెట్ 45చీఖీ విమానంలో ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యారు. ఈ లియర్‌జెట్ 45చీఖీ విమానం వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినది. విమానాలను అ÷-దదెకు ఇచ్చే అతి పెద్ద సంస్థలలో వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా ఒకటి. ప్రమాదం జరిగిన తర్వాత సంస్థ యజమాని వీకే సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. 'నా దగ్గర ఉన్న విమానాలు అన్నీ చాలా మంచి కండీషన్‌లో ఉన్నాయి. అలాంటి వాటిని ఎందుకు నిలిపివేస్తాను. లియర్‌జెట్ విమానాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుంది. అలాంటి వాటిని నేను కచ్చితంగా నిలిపివేయను' అని స్పష్టం చేశారు. అజిత్ అనంతరావు పవార్ జనవరి 28వ తేదీన బారామతిలో జరిగే ఓ కార్యక్రమానికి వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన లియర్‌జెట్ 45చీఖీ విమానంలో బయలుదేరారు. బారామతి ఎయిర్‌పోర్టు వద్ద విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ల్యాండ్ కావాల్సిన విమానం మళ్లీ గాల్లోకి లేచింది. ఉదయం 8.45 గంటల సమయంలో నేలపై పడి పేలిపోయింది. అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు ఈ ప్రమాదంలో చనిపోయారు.

----------

# మరోమారు పసిడి ఝులక్

**తగ్గినట్లే తగ్గి పెరిగిన బంగారం, వెండి రేట్లు**

హైదరాబాద్,**జనవరి, 03,( రిపబ్లిక్ న్యూస్)**
తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. యూఎస్ ఫెడ్‌కు కొత్త ఛైర్మన్ నియామకం, సీఎంఈ మార్జిన్‌ను పెంచడం, గరిష్ఠాల వద్ద భారీ ప్రాఫిట్ బుకింగ్ కారణంగా ఈ రెండు లోహాల ధరలు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకుని మదుపర్లు దీర్ఘకాలిక వ్యూహంతో కొనుగోళ్లకు దిగడంతో వీటికి మళ్లీ డిమాండ్ ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ఔన్సు 4,887 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 85.98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.దీంతో దేశీయంగానూ ఈ రెండు లోహాల ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 గ్రాముల మేలిమి పసిడి ధర 1.56 లక్షల వద్ద కొనసాగుతుండగా.. కిలో వెండి ధర రూ.2.74 లక్షలు పలుకుతోంది. సోమవారం ధరలతో పోలిస్తే బంగారం దాదాపు రూ.6 వేలు పెరగ్గా.. వెండి రూ.20 వేలకు పైగా పెరిగింది. కమొడిటీల ట్రేడింగ్ జరిగే ఎంసీఎక్స్‌లోనూ 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ.1.51 లక్షల వద్ద ట్రేడవుతుండగా.. కిలో వెండి రూ.2.60 లక్షల వద్ద కొనసాగుతోంది.



# భారత శాస్త్రవేత్తల అద్భుత ఆవిష్కరణ..
# ఒకే పరికరంతో సౌరశక్తి సంగ్రహణ, నిల్వ



**అమరావతి,జనవరి, 03,( రిపబ్లిక్ న్యూస్)**
క్లీన్ ఎనర్జీ రంగంలో భారత శాస్త్రవేత్తలు ఒక కీలక మైలురాయిని సాధించారు. సౌరశక్తిని గ్రహించడంతో పాటు దానిని నిల్వ చేయగల పరికరాన్ని (సింగిల్ యూనిట్) అభివృద్ధి చేశారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్టీ)కి చెందిన బెంగళూరులోని సెంటర్ ఫర్ నానో అండ్ సాఫ్ట్ మ్యాటర్ సైన్సెస్ పరిశోధకులు ఈ ఘనత సాధించినట్లు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.సాధారణంగా సోలార్ సిస్టమ్స్‌లో శక్తిని గ్రహించడానికి, నిల్వ చేయడానికి వేర్వేరు యూనిట్లు అవసరమవుతాయి. దీనివల్ల ఖర్చు పెరగడంతో పాటు శక్తి నష్టం కూడా జరుగుతుంది. అయితే, ఈ కొత్త పరికరంతో ఆ రెండు పనులూ ఒకే యూనిట్‌లో జరిగిపోతాయి. 'ఫోటో-రీఛార్జబుల్ సూపర్ కెపాసిటర్'గా పిలిచే ఈ పరికరం వల్ల ఖర్చు తగ్గడమే కాకుండా సామర్థ్యం కూడా పెరుగుతుంది.
నికెల్-కోబాల్ట్ ఆక్సైడ్ నానోవైర్ల సహాయంతో ఈ పరికరాన్ని అభివృద్ధి చేశారు. ఈ ప్రత్యేక నిర్మాణం వల్ల ఇది సూర్యరశ్మిని గ్రహించడంతో పాటు విద్యుత్‌ను నిల్వ చేసుకునే సూపర్ కెపాసిటర్ ఎలక్ట్రోడ్‌గానూ పనిచేస్తుంది. వాస్తవ పరిస్థితుల్లో పరీక్షించినప్పుడు, ఈ పరికరం 1.2 వోల్టుల స్థిరమైన అవుట్‌పుట్‌ను ఇచ్చింది. 1000 సార్లు ఫోటో-ఛార్జింగ్ చేసిన తర్వాత కూడా 88 శాతం సామర్థ్యాన్ని నిలుపుకుంది. తక్కువ వెలుతురు నుంచి తీవ్రమైన సూర్యరశ్మి వరకు అన్ని పరిస్థితుల్లోనూ ఇది సమర్థంగా పనిచేస్తుందని శాస్త్రవేత్తలు తెలిపారు.ఈ ఆవిష్కరణతో పోర్టబుల్, వేరబుల్ పరికరాలతో పాటు విద్యుత్ గ్రిడ్ లేని మారుమూల ప్రాంతాలకు తక్కువ ఖర్చుతో, పర్యావరణహితంగా విద్యుత్‌ను అందించే మార్గం సుగమమైంది. శిలాజ ఇంధనాలు, సంప్రదాయ బ్యాటరీలపై ఆధారపడటాన్ని ఇది గణనీయంగా తగ్గిస్తుంది.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888





# తారక్‌తోనే గాడ్ ఆఫ్ వార్

గాడ్ ఆఫ్ వార్ ..టాలీవుడ్ లో ఈ సినిమా చుట్టూ నడుస్తున్న డిస్కషన్ మరే సినిమాకు ఇటీవల కాలంలో జరగలేదేమో. మొదట ఈ సినిమా అల్లు అర్జున్ హీరోగా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వస్తుందని ప్రకటించారు. కానీ బన్నీ నటించిన పుష్ప తర్వాత సీన్ మారింది. పాన్ ఇండియా మార్కెట్ పై కన్నేసిన బన్నీ తెలుగు దర్శకులతో సినిమా చేసే ఇంట్రెస్ట్ చూపలేదు. దాంతో త్రివిక్రమ్ ఈ కథని ఎన్టీఆర్ చేయాలనీ డిసైడ్ అయ్యాడు. ఎన్టీఆర్ కు కథ చెప్పడం అందుకు ఓకే చెప్పడం కూడా జరిగింది. ఎన్టీఆర్ కూడా కుమారస్వామికు సంబంధించి బుక్ ను చదువుతూ మీడియా కంటపడంతో త్రివిక్రమ్ ఎన్టీఆర్ సినిమా ఫిక్స్ అని న్యూస్ హల్ చల్ చేసాయి. యుద్దానికి అధిపతిగా, దైవ స్వరూపంగా తారక్ నటన మరియు ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇంతకుముందు ఎన్నడూ చూడని విధంగా ఒక విజువల్ గ్రాండియర్‌గా త్రివిక్రమ్ ఈ కథను సిద్ధం చేసాడని టాక్ వినిపించింది. కానీ మొన్నామధ్య ఈ సినిమాని అల్లు అర్జున్ చేయాలనుకుంటున్నట్టు బాలీవుడ్ మీడియాతో ఫేక్ ప్రాపగాండా చేశారు. దాంతో అసలు ఈ సినిమా ఎవరితో ఉంటుందా అని కన్ఫ్యూజ్ అయ్యారు సినిమా ప్రేక్షకులు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా అన్ని గందరగోళాల తర్వాత చివరికి తారక్ వద్దకు వచ్చి చేరింది. ప్రస్తుతం ఎన్టీఆర్ చేస్తున్న ప్రశాంత్ నీల్ సినిమా జూన్ 2026 నాటికి పూర్తి కానుంది. ఆ వెంటనే అంటే 'గాడ్ ఆఫ్ వార్ సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ లోపు త్రివిక్రమ్ ప్రస్తుతం చేస్తున్న వెంకీ సినిమా పూర్తి చేసి, ఈ పౌరాణిక చిత్రం కోసం ప్రీ-ప్రొడక్షన్ పనులను పక్కాగా సిద్ధం చేస్తున్నారు. హారిక హాసిని క్రియేషన్స్ మరియు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ సినిమాను పాన్-వరల్డ్ స్థాయిలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాయి.

# భాగ్యశ్రీ 'పానీపూరి' పంచ్

అందం ఉంది... ప్రతిభ ఉంది.. కానీ లక్ కలిసి రావడం లేదు... దీంతో వరుస ఫ్లాపులు ఎదుర్కొని డీలా పడిపోయింది భాగ్యశ్రీ. అయితే ప్రతి ఫ్లాప్ నుంచి అంతో ఇంతో నేర్చుకుంటున్న ఈ బ్యూటీ ప్రతి సినిమాలో నటన పరంగా షైన్ అవుతూనే ఉంది. సినిమాలు ఫ్లాపులైనా కానీ, నటిగా ఏనాడూ భాగ్యశ్రీ ఫ్లాప్ కాలేదు. అందుకే ఈ భామకు బ్యాక్ టు బ్యాక్ అవకాశాలు వస్తున్నాయి. మాస్ మహారాజా రవితేజ సరసన -మిస్టర్ బచ్చన్- సినిమాతో డెబ్యూ ఇచ్చిన ఈ బ్యూటీ ఆరంభమే పెద్ద ఫ్లాప్ ని ఎదుర్కొంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సరసన నటించిన -కింగ్ డమ్- మరో పెద్ద నిరాశ. ఇటీవలే విడుదలైన రామ్ పోతినేని -ఆంధ్రా కింగ్ తాలూకా- అయినా తనను గట్టున పడేస్తుందని చాలా ఆశించింది. కానీ మరోసారి నిరాశే ఎదురైంది. ఈ సినిమాకి విమర్శకుల నుంచి ప్రశంసలు వచ్చినా, భాగ్యశ్రీ- రామ్ జంట కెమిస్ట్రీకి మంచి మార్కులే వేసినా కానీ, ఆశించిన స్థాయి విజయం దక్కలేదు. ఇది కేవలం యావరేజ్ గా మాత్రమే మిగిలిపోవడం మరోసారి భాగ్యశ్రీని కుంగదీసింది. వరుస పరాజయాల కెరీర్ లో దుల్కర్ సల్మాన్ సరసన నటించిన కాంత ఫలితం కొంత ఊరట. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద యావరేజ్ విజయం సాధించినా, ఇందులో భాగ్యశ్రీ నట ప్రదర్శనకు క్రిటిక్స్ మంచి మార్కులు వేసారు. భాగ్యశ్రీ ఫ్లాపులు, యావరేజుల్లో నటించినా కానీ తన నటప్రదర్శన విషయంలో నిరాశపరచలేదనే మంచి పేరు తెచ్చుకుంది. ఇప్పటికీ గెలుపుపై పట్టుదలగా కనిపిస్తోంది. హోప్‌ని విడిచిపెట్టలేదు. ప్రస్తుతం అఖిల్ అక్కినేని సరసన -లెనిన్- అనే చిత్రంలో నటిస్తోంది ఈ బ్యూటీ. ఇది విలేజ్ బ్యాక్ డ్రాప్ సినిమా అయినా ఇందులో భాగ్యశ్రీ పాత్రకు చాలా ప్రాధాన్యత ఉందని తెలుస్తోంది. భాగ్యశ్రీ ప్రస్తుతం సోషల్ మీడియాల్లో స్పీడ్ గానే ఉంది. అయితే ఈ భామ ఎప్పుడూ హద్దు మీరని, డీసెంట్ ఫోటోషూట్లతో అభిమానుల్లో ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది. తాజాగా మరోసారి అలాంటి ఒక ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది.





# ఉస్తాద్.. ఇంకెప్పుడు క్లారిటీ వచ్చేది..?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీ షూటింగ్ పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీగా ఉన్నా.. విడుదల తేదీ మాత్రం ఇంకా ఫిక్స్ కాకపోవడం హాట్ టాపిక్ గా మారింది. ముఖ్యంగా బాబాయ్ కోసం అబ్బాయి వెయిటింగ్ అన్నట్టుగా సినిమా పరిస్థితి మారిందన్న చర్చ ఇండస్ట్రీలో వినిపిస్తోంది.

ముందుగా సినిమాను సమ్మర్ లో విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు. ఆ మేరకు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా వేగంగా పూర్తి చేస్తున్నారు. రీసెంట్ గా దర్శకుడు హరీష్ శంకర్, నిర్మాతలు డబ్బింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. త్వరలోనే పవన్ కళ్యాణ్ కూడా తన డబ్బింగ్ పార్ట్ ను పూర్తి చేయనున్నారని సమాచారం. ఆర్ఆర్, ఫైనల్ మిక్సింగ్ పూర్తయితే సినిమా పూర్తిగా రిలీజ్ కు సిద్ధమవుతుంది.టెక్నికల్ గా అన్నీ రెడీ అయినప్పటికీ అసలు అడ్డంకి రిలీజ్ డేట్ దగ్గరే. మార్చి నెలలో వరుసగా పాన్ ఇండియా సినిమాలు థియేటర్లకు క్యూ కడుతుండటంతో మేకర్స్ తర్జనభర్జనలు పడుతున్నారు. ధురంధర్ 2, టాక్సిక్, ప్యారడైజ్, పెద్ది వంటి భారీ చిత్రాలు ఇప్పటికే తమ తేదీలను లాక్ చేసుకున్నాయి. అంతటి పోటీలో ఉస్తాద్ భగత్ సింగ్ ను తీసుకురావడం రిస్క్ గా భావిస్తున్నట్లు తెలుస్తోంది.మరోవైపు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న పెద్ది సినిమా రిలీజ్ డేట్ ఇంకా ఫైనల్ కాలేదు. మార్చి 27న రావాల్సిన ఆ చిత్రం వాయిదా పడే అవకాశాలు ఉన్నాయనే టాక్ వినిపిస్తోంది. దీంతో పెద్ది టీమ్ కొత్త తేదీ ప్రకటించే వరకు ఉస్తాద్ టీమ్ వేచి చూస్తోందని సమాచారం. అంటే బాబాయ్ పవన్ కళ్యాణ్ సినిమా రిలీజ్ కోసం అబ్బాయి రామ్ చరణ్ సినిమా డేట్ క్లారిటీ కోసం వెయిట్ చేస్తున్నట్టు పరిస్థితి కనిపిస్తోంది.పెద్ది వాయిదా పడితే అదే తేదీని ఉస్తాద్ భగత్ సింగ్ లాక్ చేసే ఛాన్స్ ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. అందుకే అధికారిక ప్రకటన ఆలస్యమవుతోందని అంటున్నారు. అవుట్ పుట్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా క్వాలిటీపై దృష్టి పెట్టిన మేకర్స్ సరైన రిలీజ్ విండో కోసం ఎదురుచూస్తున్నారు. మొత్తంగా సినిమా సిద్ధంగా ఉన్నా.. సరైన సమయం కోసం ఎదురుచూపులు మాత్రం కొనసాగుతున్నాయి.

# పారిశుద్ధ్య కార్మికురాలు పద్మకు రజనీకాంత్ సత్కారం



సూపర్ స్టార్ రజనీకాంత్ మరోసారి తన ఉదార స్వభావాన్ని, మంచి మనసును చాటుకున్నారు. నిజాయతీగా వ్యవహరించిన ఓ పారిశుద్ధి కార్మికురాలిని ఇంటికి పిలిచి స్వయంగా సత్కరించారు. ఆమె నిజాయతీని మెచ్చి ఓ బంగారు గొలుసును బహుమతిగా ఇచ్చి అభినందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.వివరాల్లోకి వెళితే, చెన్నైకి చెందిన పద్మ అనే మహిళ పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్నారు. ఈ నెల ప్రారంభంలో టీ నగర్‌లో విధుల్లో ఉండగా, ఆమెకు ఓ పర్సు దొరికింది. దాన్ని తెరిచి చూడగా, అందులో 45 సవర్ల (తులాల) బంగారు ఆభరణాలు ఉన్నాయి. ఏమాత్రం ఆశపడని పద్మ, వెంటనే తన పై అధికారులకు సమాచారం అందించి, ఆ బంగారాన్ని పాండీ బజార్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు విచారణ జరిపి, ఆ ఆభరణాలను అసలు యజమానులకు అందజేశారు.పద్మ నిజాయతీ గురించి తెలిసి పలువురు ఆమెను ప్రశంసించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ స్వయంగా ఆమెను అభినందించి, లక్ష రూపాయల చెక్కును బహుమతిగా అందించారు. తాజాగా ఈ విషయం తెలుసుకున్న సూపర్ స్టార్ రజనీకాంత్, మంగళవారం పద్మను తన నివాసానికి ఆహ్వానించారు. ఆమె నిజాయతీని ప్రశంసించి, ఓ బంగారు గొలుసును బహూకరించారు.పేదలకు కేవలం ఐదు రూపాయలకే పరోటాలు అమ్ముతున్న మధురైకి చెందిన తన వీరాభిమాని రజనీ శేఖర్‌ను కూడా రజనీకాంత్ కొన్ని రోజుల క్రితం ఇలాగే బంగారు గొలుసుతో సత్కరించిన విషయం తెలిసిందే.ఇక సినిమాల విషయానికొస్తే, రజనీకాంత్ ప్రస్తుతం నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో 'జైలర్ 2' సినిమా పనుల్లో ఉన్నారు. దీంతో పాటు, దర్శకుడు సిబి చక్రవర్తితో చేయబోయే సినిమా షూటింగ్ ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభమవుతుందని ఆయన ఇటీవలే పొంగల్ పండుగ సందర్భంగా వెల్లడించారు. కమల్ హాసన్ నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

# 'మన శంకర వరప్రసాద్ గారు' ఓటీటీలోకి




ఈసారి సంక్రాంతి బరిలో మెగాస్టార్ సినిమా 'మన శంకర వరప్రసాద్ గారు' బ్లాక్ బస్టర్ గా నిలిచిన సంగతి తెలిసిందే. జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీసు రికార్డులను కొల్లగొడుతూ భారీ కలెక్షన్లు రాబట్టింది. ఇప్పటి వరకు ఈ సినిమా కలెక్షన్లు రూ.400 కోట్ల మార్క్ ను చేరినట్లు సమాచారం. ప్రాంతీయ సినిమాల్లో అత్యధిక వసూళ్లు సాధించిన మూవీగా 'మన శంకరవప్రసాద్ గారు' రికార్డుల కెక్కింది. సినిమా విడుదలై మూడు వారాలు గడుస్తున్నా కలెక్షన్లు మాత్రం తగ్గలేదని తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కిన ఈ సినిమాకు మొదటి షో నుంచే మంచి టాక్ వచ్చింది. సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాలో హీరోయిన్ గా నయనతార నటించింది. అతిథి పాత్రలో విక్టరీ వెంకటేశ్ కూడా ఈ సినిమాలో కనిపించారు.క్యాథరీన్ థెరీసా, సచిన్ ఖేడ్కర్, హర్షవర్ధన్, అభినవ్ గోమఠం, శరత్ సక్సేనా తదితరులు వివిధ పాత్రల్లో నటించారు. థియేటర్లలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను జీ 5 సొంతం చేసుకుంది. ఈ నెల 11 నుంచి ఓటీటీలో స్ట్రీమింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

# రెయిన్ మ్యాన్ అంటూ ఆటపట్టించేవారు: మాధవన్

ఇటీవల 'ధురంధర్'లో కనిపించి ఆకట్టుకున్న నటుడు మాధవన్.. ఆ సినిమా షూటింగ్‌లో అందరూ తనను 'రెయిన్ మ్యాన్' అని పిలిచేవారని తెలిపారు. తాను ఎప్పుడు సెట్‌కు వెళ్లినా వర్షం పడేదని అందుకే అందరూ తనను అలా పిలిచేవారని చెప్పారు. ఆ సినిమాలో ఎక్కువ సన్నివేశాలు ఎండ లేకుండా తెరకెక్కించినవేనని.. అవే సినిమాకు మరింత అందానిచ్చాయని తెలిపారు. ఇకపోతే తన గ్యాప్‌పై ఆయన వివరాఉల పంచుకున్నారు. విశ్రాంతి అవసరం అనిపించి నాలుగేళ్లు విరామం తీసుకున్నట్లు నటుడు మాధవన్ ÷ప్పారు. 2011 నుంచి 2015 వరకూ విరామం తీసుకున్న ఆయన 2016లో 'సాలా ఖదూస్'తో తిరిగి అలరించడం ప్రారంభించారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి పంచుకున్నారు.

'నేను చేస్తున్న పనిపై నిరాశ కలిగింది. అందుకే కొన్ని రోజులు విరామం తీసుకోవాలని భావించా. నాలుగేళ్లు చిత్ర పరిశ్రమకు దూరంగా ఉన్నాను. కనీసం ప్రకటనల్లో కూడా నటించలేదు. దేశంలో పర్యటించాను. గడ్డం పెంచుకొని చెన్నై చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు భారత్‌లోని ఎన్నో అందమైన ప్రదేశాలకు వెళ్లాను. అక్కడ రిక్షా వాళ్ల దగ్గరనుంచి ప్రతిఒక్కరితో మాట్లాడాను. వాళ్ల జీవనశైలి, వారిని ఇబ్బందిపెట్టే విషయాల గురించి తెలుసుకున్నా. ఆ నాలుగేళ్ల పర్యటన నాకు జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పింది' అని మాధవన్ అన్నారు. విరామం తర్వాత చేయాలనుకున్న పాత్రలపై మరింత స్పష్టత వచ్చిందని మాధవన్ అన్నారు. తాను తిరిగి వచ్చిన తర్వాత ఇండస్ట్రీలో కొందరు దర్శక నిర్మాతలకు



ముందుచూపు లేదని తెలుసుకున్నట్లు చెప్పారు. అప్పటి నుంచి కొత్త దర్శకులను వెతుకున్నట్లు వెల్లడించారు.

# విద్యార్థి నాయకులను కిడ్నాప్ చేసిన మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలి

## పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర డిమాండ్

**ధర్మవరం ప్రతినిధి, ఫిబ్రవరి 3, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



సినీ నటుడు మోహన్ బాబు గుండాలచే విద్యార్థి నాయకులపై దౌర్జన్యం చేసి కిడ్నాప్ చేయడం దుర్మార్గ చర్య అని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని వారి కార్యాలయం నుంచి మంగళవారం రోజు ఆయనపత్రిక ప్రకటన ద్వారా కోరారు అనంతరం మంజుల నరేంద్ర మాట్లాడుతూ సినీ నటుడు మోహన్ బాబు నిర్వహిస్తున్న యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలపై కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడానికి వెళుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్, ఎస్ఎఫ్ఐ ఎస్వీ యూనివర్సిటీ నాయకుడు వినోదులపై కలెక్టర్ కార్యాలయం వద్ద సినీ నటుడు మోహన్ బాబు అనుచరులుగా ఉన్న 30 మంది వాహనాలలో వచ్చి అమానుషంగా వీరిపై దాడికి పాల్పడడమే కాకుండా తమ వెంట తెచ్చుకున్న వాహనాలలో వీరిని కిడ్నాప్ చేసితీసుకెళ్లారన్నారు.మోహన్ బాబు యూనివర్సిటీలో గతంలో అనేక అక్రమాలు జరిగాయని, వాటిని వెలుగులోకి తీసుకొస్తున్న విద్యార్థి నేతలపై దాడులకు పాల్పడడం ఏ రకమైన సంస్కృతికి నిదర్శనమని వారు ప్రశ్నించారు.విద్యార్థి నాయకులకు అపాయం తలపెడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. తప్పులు సరిదిద్దుకోమంటే దాడికి పాల్పడతారా అని వారు ప్రశ్నించారు. పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, లేని పక్షంలో మోహన్ బాబుకు తగిన గుణపాఠం చెప్పాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ లో అక్రమాలు జరుగుతున్నాయని, వాటిని వెలికి తీయాలని,విద్యార్థులకు న్యాయం చేయాలని వారు కోరారు

# భారత్అమెరికా వాణిజ్య ఒప్పందంపై ఎంపీ బస్తిపాటి నాగరాజు హర్షం

## ఇరు దేశాల ఆర్థిక భాగస్వామ్యంలో కొత్త యుగానికి నాంది ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్‌లకు కృతజ్ఞతలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 3)**



భారత్, అమెరికా దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరటంపై ఎంపీ బస్తిపాటి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఢిల్లీలో ఉన్న ఆయన, ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు.ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలను మరింత బలోపేతం చేయడంలో ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రదర్శించిన దూరదృష్టి, నిర్ణయాత్మక నాయకత్వం, నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ ఒప్పందం భారత్అమెరికా ఆర్థిక భాగస్వామ్యంలో కొత్త యుగానికి నాంది పలుకుతుందని అన్నారు.అమెరికా ప్రభుత్వం భారతీయ వస్తువులపై విధిస్తున్న సుంకాలను ఏకంగా 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం దేశ ఆర్థిక రంగానికి శుభపరిణామమని ఎంపీ తెలిపారు. ఈ నిర్ణయంతో దేశ జీడీపీ వృద్ధి రేటు మరింత పుంజుకునే అవకాశం ఉందన్నారు.అలాగే ఈ వాణిజ్య ఒప్పందం ద్వారా తెలుగు రాష్ట్రాల నుంచి జరిగే ఎగుమతులకు భారీ ఊతం లభిస్తుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

# టేక్కే స్వామి దర్గా ఉరుసుకి ఎస్సై అశోక్ భద్రతా సమీక్ష



**అవుకు ఫిబ్రవరి 03 రిపబ్లిక్ (న్యూస్)**



అవుకు మండలం కునుకుంట్ల గ్రామ సమీపంలోని టేక్కే స్వామి దర్గా నందు ఈ నెల 5 మరియు 6 తేదీలలో జరగనున్న స్వామివారి ఉరుసు సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపట్టాలని ఎస్సై అశోక్ తెలిపారు.

ఈ సందర్భంగా ఉరుసు నిర్వహించనున్న ప్రదేశాన్ని ఎస్సై అశోక్ తమ పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం దర్గా కమిటీ సభ్యులతో సమావేశమై, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి శ్రద్ధలతో స్వామివారి ఉరుసును నిర్వహించాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు నిర్వాహకులు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తిగా సహకరించాలని ఎస్సై అశోక్ విజ్ఞప్తి చేశారు.

# జంతువుల జనన నియంత్రణ చర్యలు అత్యవసరం

## వీధి శునకాలకు వాక్సినేషన్, స్టెరిలైజేషన్ తప్పనిసరి

## అక్రమ గోవధశాలలపై కఠిన చర్యలు -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల, ఫిబ్రవరి 03 (రిపబ్లిక్ న్యూస్):-**



జిల్లాలో ప్రమాదాల వల్ల గాయపడిన జంతువుల సంరక్షణ కోసం అవసరమైన పశు వసతి గృహాల ఏర్పాటుకు తగిన స్థల సేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జిల్లా జంతు సంరక్షణ చట్టం కింద ఏర్పాటైన డిస్ట్రిక్ట్ సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు యానిమల్స్ (డీఎస్పీసీఏ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గోవింద నాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, డిపిఓ లలితాబాయి, డిఈఓ జనార్దన్ రెడ్డి, జంతు సంరక్షణ కమిటీ సభ్యులు లక్ష్మినారాయణ, అఖిల, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పశువుల ఆహార సరఫరా, గోశాలల నిర్వహణ, వీధి శునకుల నియంత్రణకు అవసరమైన నిధుల సమీకరణపై సమగ్ర, వ్యూహాత్మక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో సుమారు 30 వేల వీధి కుక్కలు ఉన్నాయని, వీటి కారణంగా నందికొట్కూరు, బనగానపల్లె, బేతంచర్ల మండలాల్లో కుక్కల కాటుతో చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జంతువుల జనన నియంత్రణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని, ముఖ్యంగా వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ మరియు వాక్సినేషన్ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం జంతు సంరక్షణ కమిటీ సభ్యులు లక్ష్మినారాయణ, అఖిల మాట్లాడుతూ, వాక్సినేషన్ కోసం పట్టుకున్న కుక్కలను తిరిగి అదే వీధిలో వదిలేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే స్టెరిలైజేషన్ గన్స్ వినియోగం, వాక్సినేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం, అక్రమ గోవధశాలల నిర్మూలన దిశగా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, అక్రమ కార్యకలాపాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కమిటీ సభ్యుడు బసవరాజు మాట్లాడుతూ, నంద్యాల పట్టణంలో వివిధ ప్రాంతాల్లో అక్రమ గోవధ మరియు నందుల వధశాలలు కొనసాగుతున్నాయని తెలిపారు. మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గాంధీనగర్ నుంచి రైల్వే లైన్ వరకు ప్రతి శనివారం ఉదయం ఐదు అక్రమ వధశాలలు పనిచేస్తున్నాయని, రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జోసెఫ్ కాన్వెంట్ సమీపంలో ప్రతి శనివారం రాత్రి అక్రమ గోవధ జరుగుతోందని వివరించారు. అలాగే ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని నడిగడ్డ ప్రాంతంలో సుమారు 12 అక్రమ వధశాలల్లో గర్భంతో ఉన్న గోవులను కూడా బహిరంగంగానే వధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాంద్ బాడ ప్రాంతంలో రోజూ రోడ్డుపై గోమాంసం విక్రయం జరుగుతోందని, ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో, ప్రభుత్వ ఆసుపత్రి పక్కన, పెద్ద కూరగాయల మార్కెట్ వద్ద కూడా అక్రమ వధశాలలు కొనసాగుతున్నాయని, వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. స్వయంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.

అంతకుముందు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి జంతు సంరక్షణ చట్టం కింద ఏర్పడిన కమిటీ యొక్క నియమ నిబంధనలు, విధి నిర్వహణ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులకు వివరించారు.

# ఛలో పోతిరెడ్డిపాడు భారీ బహిరంగ సభ

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**నంద్యాల ఫిబ్రవరి 3( రిపబ్లిక్ న్యూస్) :**




రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని డియాండ్ చేస్తూ ఈనెల 5వ తేది ఛలో పోతిరెడ్డిపాడు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నంద్యాల వైసీపీ నేతలు ఎమ్మెల్సీ ఇసాక్ బాష, వైసీపీ రాష్ట్ర కార్యాదర్శి దేశం సుధాకర్రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి శశికళ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైసీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా కార్యదర్శి దేవనగర్ బాష, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, క్రిస్టియన్ మైనార్టీ వైసీపీ జిల్లా అధ్యక్షుడు కారు రవికుమార్ వైయస్సార్ నంద్యాల జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టివి రమణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, నంద్యాల అసెంబ్లీ వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు మనోజ్ కుమార్, నంద్యాల అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు, మరియు మున్సిపల్ కౌన్సిలర్ మాజీ కౌన్సిలర్స్ వైసీపీ నాయకులు పిలుపు నిచ్చారు.

నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడి ఆదేశాల మేరకు స్థానిక వైసీపీ కార్యాలయంలో ఛలో పోతిరెడ్డిపాడు సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. రాయల సీమకు చంద్రబాబు చేస్తున్న ద్రోహాన్ని తిప్పికొడదామని వైసీపీ నేతలు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ...రాయలసీమ వాసి అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంతానికి ద్రోహం చేశారని విమర్శించారు. ఆంధ్రా సీఎం చంద్రబాబు తెలంగాణా సీఎంతో చీకటి ఒప్పందం చేసుకొని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తి చేయకుండా ఆపారని ఆరోపించారు. ఇది రైతాంగానికి రాయలసీమ ప్రాంత ప్రజలకు, రాష్ట్రానికి తీరని అన్యాయం అన్నారు. రాయలసీమ ప్రాంతానికి రావలసిన సాగునీట వాటాకోసం, హక్కుల కోసం వైసీపీ పోరాటం తరుపున నిరంతరంగా పోరాటాలు చేస్తామని తెలిపారు. అధికార ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు వైసీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఛలో పోతిరెడ్డిపాడు భారీ బహిరంగకు రాయలసీమ ప్రాంత రైతాంగం, ప్రజలు పోతిరెడ్డిపాడు సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

# కొత్త నేర చట్టాల పై అవగాహన

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 3, (రిపబ్లిక్ న్యూస్) ;** – కొత్త నేర చట్టాలు భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) చట్టాలపై బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్ మోహన్ ప్రజలకు అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన లేకుండా నేరాలకు పాల్పడి శిక్షకు గురికావద్దని ఆయన ప్రజలకు సూచించారు. ఇందులో భాగంగా మంగళవారం బండి ఆత్మకూరు బస్టాండ్ వద్ద కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో ఉన్న ఐపిసి చట్టాల స్థానంలో కఠిన తరంగా బిఎన్ఎస్ చట్టాలను





తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టాల వల్ల శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు. తెలిసి, తెలియక క్షణికావేశాలకులోనై నేరాలకు పాల్పడి జైల్లో శిక్ష అనుభవిస్తూ మీ జీవితాలతో పాటు మీ కుటుంబాల జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు అనేక రూపాల్లో ప్రజలను మోసం చేసి అకౌంట్లో ఉన్న డబ్బులు కాజేస్తున్నారని ఎస్సై వివరించారు. మీకు గిఫ్ట్ వచ్చిందని, మీ కారు లేదా మోటార్ సైకిల్ కు ట్రాఫిక్ చలానా పడిందని, మీకు బ్యాంకు నుంచి లోను మంజూరు అయిందని, మీ బంధువులకు ఏదో జరిగిందని రకరకాలుగా సైబర్ నేరగాళ్లు కాల్ చేసి చెప్పడం, వాట్సాప్ లో లింకులు పంపడం వంటి ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని క్షుణ్ణంగా వివరించారు. అదే విధంగా మహిళలు అప్రమత్తంగా ఉండి ఫేస్బుక్ ,ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ గ్రూపులో వచ్చే స్నేహితులకు మెసేజ్లు పంపుతూ సైబర్ నేరగాళ్ల వలలో పడవద్దన్నారు. విపరీతమైన సోషల్ మీడియా వినియోగంతో సైబర్ నేరగాలని ఉచ్చులో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# పన్ను ఎగవేతదారులపై ఉక్కుపాదం

## బకాయిలు చెల్లించకపోతే రెడ్ నోటీసులు, కుళాయి కనెక్షన్ల కట్ తప్పదు కమిషనర్ పి. విశ్వనాథ్ హెచ్చరిక

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 3)**



కర్నూలు నగరంలో ఏడాదికి పైగా నగరపాలక సంస్థకు పన్నులు చెల్లించకుండా ఉన్న మొండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో నోడల్ అధికారులు, రెవెన్యూ విభాగ సిబ్బందితో పన్ను వసూళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్ను ఎగవేతను పూర్తిగా అరికట్టి, నగరపాలక సంస్థ ఆదాయ వనరులను బలోపేతం చేయడమే లక్ష్యంగా బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. దీర్ఘకాలంగా పన్నులు చెల్లించని వారికి వెంటనే రెడ్ నోటీసులు జారీ చేయాలని అధికారులకు ఆదేశించారు.

నోటీసులు అందుకున్నప్పటికీ నిర్దిష్ట గడువులోగా బకాయిలు చెల్లించని పక్షంలో కుళాయి కనెక్షన్లను నిలిపివేయడం వంటి కఠిన చర్యలు తప్పవని కమిషనర్ స్పష్టం చేశారు. పన్నులు సమయానికి చెల్లించడం ప్రతి పౌరుడి బాధ్యతని గుర్తుచేస్తూ, స్వచ్ఛందంగా బకాయిలు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, కార్యదర్శి నాగరాజు, ఎంఈ గిరిరాజ్, డిఈఈలు పవన్, క్రిష్ణలత, నరేష్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.



# CHANGE OF NAME

**I,PALLEMSETTY USHA JYOTHIRMAYEE** W/o KUTALA VENKATA RAMESH, R/o H.No.19/84A, Gudipatigadda, Nandyal, AP, declare that my name is **PALLEMSETTY USHA JYOTHIRMAYEE** as per Aadhaar No. 870116736011. In my daughter KUTALA VENKATA POOJITHA's SSC Marks Memo (Roll No. 28135714), my name is wrongly printed as **PALLEMSETTY JYOTHIRMAYEE**. Both names refer to one and the same person.


printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com